# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 5 ఫిబ్రవరి 2026

పేజీలు 13

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..!

మెట్టు ఉన్నత పాఠశాల ఆటస్థలం ఆక్రమణపై ఆందోళన


పంచాయతీ కార్యదర్శి, సర్వేయర్‌పై విమర్శలు

## మెట్టు ఉన్నత పాఠశాల ఆటస్థలం ఆక్రమణ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్** తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదేశాలను సైతం చిట్టమూరు అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలోని మెట్టు ఉన్నత పాఠశాల ఆటస్థలం ఆక్రమణపై చర్యలు చేపట్టక పోవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి కుప్పుస్వామి, గతంలో విలేజ్ సర్వేయర్ గా పనిచేసిన కృష్ణ ఆక్రమణ దారులతో కుమ్మక్కై దొంగ డాక్యుమెంట్లతో స్థలాన్ని కాజేయాలని కుట్రలు చేస్తున్నారని కొందరు విమర్శలు చేశారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు 2022లో సర్వే నంబర్ 63/1 లో గ్రామకంఠం భూమిని గ్రామపంచాయతీ తీర్మానంతో మెట్టు పుచ్చలపల్లి పరంధామరెడ్డి ఉన్నత పాఠశాల ఆటస్థలానికి బదలాయించింది. ఆ భూమిలో పెద్దపెద్ద గోతులు ఉండడంతో సుమారు 5 లక్షల రూపాయలకుపైగా పాఠశాల నిధులతో మట్టితోలి, చదును చేసి, అభివృద్ధి చేశారు. గత కొంతకాలం క్రితం ఈ స్థలంలో ప్రైవేటు వ్యక్తులు కొందరు కట్టడాలు చేపట్టడంతో వివాదం రేగింది. గత వారంలో ఇదే విషయంపై కొందరు స్థానికులు, హ్యూమన్ రైట్స్ మరియు ఆర్టిఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ షేక్ జిలానీ భాషా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు సమాచారం అందించారు. దీంతో సూళ్లూరుపేట

మిగతా 5లో..

## నాకు ప్రాణహాని వుంది రక్షణ కల్పించండి



ఇబ్బందికి గురి చేశారు కాబట్టే ఏ.సి.బి ని ఆశ్రయించాను

ఇల్లు ముట్టడిస్తాం.. నీ అంతు చూస్తామంటూ బెదిరింపు కాల్స్

కావాలనే తప్పుడు కేసులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు


న్యాయం జరగకపోతే హైకోర్టును ఆశ్రయిస్తా..

శ్రీనివాస వైన్స్ యజమాని కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏ.సి.బి అధికారులుకు లంచం తీసు కుంటు రెండ్ హ్యాండ్ గా దొరికి పోయిన సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబీ, హెడ్ కానిస్టేబుల్ రామ్ మోహన్ పట్ల తనకు ప్రాణ హానీ ఉందని తనకు రక్షణ కల్పించాలని చిల్ల కూరు గ్రామానికి చెందిన కామి రెడ్డి సత్య నారాయణ రెడ్డి మీడి యా ముఖంగా తెలిపారు. చిల్లకూరులోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాయుడుపేట పట్టణంలో ఒబ్బు వెంకటరత్నం పేరు మీద ఉన్న శ్రీనివాస వైన్స్ షాపు ను తానే నడుపుతున్నారన్నారు. ఇటీవల సి.ఐ బాబీ నాకు ఫోన్ చేసి నెలవారి మామూళ్లు ఇవ్వాలని అయనను డిమాండ్ చేసారన్నారు. షాప్ నష్టాల్లో ఉందని మామూళ్లు ఇచ్చే పరిస్థితిలో మద్యం దుకాణం నడవడం లేదని పట్టణ పోలీసులుకు తెలియచేసాం న్నారు. మామూళ్లు ఇవ్వకపోవ దంతో పట్టణ పోలీసులు షాప్ లో ఉన్న గుమస్తాలను

మిగతా 5లో..

5లో




## వైఎస్ఆర్‌సిపి నాయకులు రాపూరి ప్రసాద్‌పై ఫోర్జరీ కేసు నమోదు..

## క్యాన్సర్‌పై భయాన్ని విడిచిపెట్టి ముందస్తు స్క్రీనింగ్ చేయించుకోవాలి

8లో..

- తొలిదశలో గుర్తిస్తే క్యాన్సర్‌కు పూర్తి నయం సాధ్యం
- తిరుపతిలో అత్యాధునిక క్యాన్సర్ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్






గుడిపాల మండల పీఠం తెదేపా కైవసం

నూతన ఎంపీపీగా గోళ్ళ హరిప్రసాద్

## గురజాల చాణిక్యం..

## గుడిపాల మండల పీఠం తెదేపా కైవసం

5లో..

నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రాజకీయ చాణిక్యానికి మరోసారి నిదర్శనం కనిపించింది. మొన్నటి వరకు వైసీపీ ఆధీనంలో ఉన్న గుడిపాల మండల పరిషత్ అధ్యక్ష పదవిని కూటమి ప్రభుత్వం కైవసం చేసుకుంది.

## సూళ్లూరుపేట జాతీయ రహదారిలో కంటైనర్ లారీ ఢీ..

### ధర్మారం వాసులు రాజశేఖర్, శ్రావణి మృతి




**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట జాతీయ రహదారి లో హోలీ క్రాస్ జంక్షన్ లో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్‌పై ప్రయాణిస్తున్న ధర్మారం (తిరువల్లూరు జిల్లా)కు చెందిన రాజశేఖర్, శ్రావణి అక్కడికక్కడే మృతి చెందారు. రాజశేఖర్ శ్రీ సిటీలోని ఒక ప్రైవేట్ పరిశ్రమలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు సమాచారం. సూళ్లూరుపేటలోకి ప్రవేశిస్తున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన కంటైనర్ లారీ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో మహిళా తల బాగం నుజ్జు నుజ్జు కావడంతో అక్కడి అక్కడే మృతి చెందారు. టైర్ల క్రింద పడి నలిగిన రాజశేఖర్‌ను కొన ఊపిరితో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు, మృత దేహాలను పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా బి.ఆర్. దొరస్వామి నాయుడు 26వ వర్ధంతి



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బి.ఆర్. దొరస్వామి నాయుడు 26వ వర్ధంతి సందర్భంగా గత నెల 14వ తేదీన ఇచ్చిన మాట మేరకు బి.ఆర్.డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని షికారు కాలనీ నందు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ టిడిపి పార్టీ 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, బెండన కుప్పం బాబు, రాజారాం, కదిరప్ప, భాస్కర్, నబి ఉల్లా, నాగభూషణం సాయికుమార్, రవి, స్వామి సార్ తదితరులు పాల్గొన్నారు.

## 7న ఎస్వీయూలో జాబ్ మేళా

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయం లో ఈనెల 7వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కార్యాలయ అధికారి టి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ కోర్సులలో ఉత్తీర్ణులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేరొందిన ఎమ్ఎన్సీ కంపెనీల ప్రతినిధులు జాబ్మేళాకు హాజరై సుమారు 700 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు వర్సిటీలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థులకు మెరిటోరియస్ అవార్డులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** ఎస్వీయూ డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో వర్సిటీలో బుధవారం జరిగిన రైజింగ్ స్టార్ 2028 మెరిటోరియస్ అవార్డుల ప్రధానోత్సవంలో ఎస్వీడబ్ల్యూ కళాశాల విద్యార్థులు పలు అవార్డులను కైవసం చేసుకున్నారు. డిగ్రీ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించడంతో పాటు ఎక్స్ట్రా కరికులర్ యాక్టివిటీస్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు కైవసం చేసుకోవడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ, అధ్యాపకులు అభినందించారు.

# ఖబడ్దార్.. కలెక్షన్ కింగ్..!

- విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఎంబీయూ
- ప్రశ్నించే విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేసి కేసులు పెట్టడం దారుణం
- వెంటనే మోహన్ బాబు, మంచు విష్ణును అరెస్ట్ చేయాలి
- ఎంబీయూ గుర్తింపును రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- ఎస్వీయూ ఎదుట విద్యార్థి సంఘాల నాయకుల ధర్నా




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రంగంపేటలోని ఎంబీయూ యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని పేదల కడుపు కొట్టి కోట్లు కాజేస్తూ మోహన్ బాబు కలెక్షన్ కింగ్ గా మారాడని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. బుధవారం ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్ద ఎంబీయూ జరుగుతున్న అక్రమాలను ఎండగడుతూ మోహన్బాబు, మంచు విష్ణుపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మోహన్ బాబు వర్సిటీలో దారుణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకో కపోవడం దారుణమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి సుమారు రూ.27కోట్లకు పైగా వసూలు చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చిందన్నారు. అక్రమంగా పేద విద్యార్థుల నుంచి వసూలు చేసిన సొమ్మును తిరిగి విద్యార్థులకు చెల్లించాలని విద్యార్థి సంఘాలు పలు మార్లు యాజమాన్యాన్ని కోరాయన్నారు. కానీ పట్టించుకోకుండా విద్యార్థి నేతలపై బెదిరింపులకు దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. అలానే ఎంబీయూ యాజమాన్యాల ఒత్తిడితో ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మంగళవారం అర్ధరాత్రి ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం దారుణమన్నారు. ఎంబీయూ కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేసి మోహన్ బాబును, విష్ణును అరెస్ట్ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున, జీవీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్, పలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూల్లో పాత గుంట పంచాయతీ భేష్

### - అదనపు పంచాయతీరాజ్ కమిషనర్‌చే ప్రశంసా పత్రం




**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఇంటి పన్ను వసూల్లో వెదురుకుప్పం మండలం పాత గుంట పంచాయతీ నూటికి నూరు శాతం సాధించడం పట్ల పంచాయతీరాజ్ అదనపు కమిషనర్ ఎం సుధాకర్ రావు పంచాయతీ అభివృద్ధి అధికారిని, డిప్యూటీ ఎంపీడీవోను అభినందించారు. చిత్తూరులో పంచాయతీరాజ్ అదనపు కమిషనర్‌చే జిల్లా స్థాయి ఎంపీడీవోలు, పంచాయతీ అభివృద్ధి అధికారుల లతో బుధవారం సమావేశం జరిగింది. సమావేశంలో మండలంలోని పాత గుంట పంచాయతీ అభివృద్ధి అధికారి ధనలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో మాధవి లు ఇంటి పన్ను వసూలు చేయడంలో నూటికి నూరు శాతం విజయం సాధించడం పట్ల వారిని అభినందిస్తూ పంచాయతీరాజ్ అదనపు కమిషనర్ ఎం సుధాకర్ రావు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు, జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు, డి ఎల్ డి ఓ వెంకటరమణారెడ్డి, వెదురుకుప్పం ఎంపీడీవో పురుషోత్తం, పంచాయితీ అభివృద్ధి అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న స్పెల్-1 ప్రాక్టికల్స్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జిల్లావ్యాప్తంగా ఈనెల ఒకటో తేదీ నుంచి జరుగుతున్న ఇంటర్ స్పెల్-1 ప్రాక్టికల్స్ గురువారంతో ముగియనున్నాయి. శుక్రవారం నుంచి స్పెల్-2 ప్రాక్టికల్స్ జిల్లాలోని 89 పరీక్షా కేంద్రాలల్లో ఈనెల 10వ తేదీ వరకు నిర్వహించనున్నారు. అలాగే నాలుగువ రోజు బుధవారం జిల్లా వ్యాప్తంగా జరిగిన ప్రాక్టికల్స్లు ఉదయం సెషన్లో 33 మంది, మధ్యాహ్నం సెషన్లో 54 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులు అందరూ బాగుండాలి... అందులో నేనుండాలి :కిషోర్



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రైతు సేవా సంఘంలో ఉన్న మూడు మండలాల రైతులు అందరూ బాగుండాలి అందులో నేనుండాలని సూళ్లూరుపేట రైతు సహకార సంఘం అధ్యక్షుడు ఏ.జి. కిషోర్ బుదవారం తెలయ జేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులకు ఎక్కడ అవనీతికి చోటివ్వకుండ అంతా సక్రమంగా యూరియా 670 టన్నులు , అదే విధంగా కాంప్లెక్స్ ఎరువులు 150 టన్నులను రైతులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఎసిన పంటలకు మంచి దిగుబడి వచ్చి రైతులు సుభిక్షంగా ఉండాలని కోరారు. నేను కూడ ఒక రైతునే రైతులు ఎదుర్కొనే సమస్యలు కూడా నాకు బాగా తెలుసు అని అన్నారు. రైతులు బాగుంటే దేశం బాగుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నాకు రైతులకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ 'కి ' తెలుగు దేశం పార్టీ ఇన్చార్జీ మాజీ పార్లమెంట్, శాశన సభ్యులు నెల వల సుఖముణ్యంకి ' ప్రముఖ పారిశ్రామిక వేత్త గంగా ప్రసాద్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తిరుమూరు సుదాకర్ రెడ్డికి ' ప్రత్యేక ధన్యవాదాలు 'తెలియజేశారు.

## వెలుగు సంఘం సభ్యులకు శిక్షణా తరగతులు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా 'సూళ్లూరుపేట మండల ఏపి యం, ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో బుధవారం సూళ్లూరుపేట వెలుగు కార్యాలయం నందు విజన్ బిల్డింగ్ మాడ్యూల్ 3ఆదర్శ గ్రామాలు, మండల సమాఖ్య లు ఏవిధంగా ఉండాలి అనే దాని పై మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు 2వ రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. అభివృద్ధి సూచికలు గుర్తించి వాటిని ఏ విధంగా సాధించుకోవాలి వాటిని సాధించుకోవటానికి అందుబాటులో ఉన్న శాఖలు ఏవి అనే అంశం మీద చార్టు ల రూపంలో చర్చించడం జరిగింది గ్రామస్థాయిలో ఈ అంశాలను సాధించుకోవడానికి ఉన్న వివిధ శాఖల గురించి తెలియ చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా పాదుపు మహిళలకు ఆట పాటల ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసీసీ లు కృష్ణయ్య, ఉమశంకర్, సుధాకర్, , సుదర్శన, అకౌంటెంట్ కవిత మరియు మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల బకాయిలకు పరిష్కారం చూపండి

### - ఎపిజిఈఎ జిల్లా అధ్యక్షులు శివయ్య



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గత కొన్నేళ్లుగా ఉద్యోగులకు ప్రభుత్వం సుమారు 30వేల కోట్ల రూపాయలు బకాయి పడిందని, ఈ బకాయిలు చెల్లించే పరిష్కార మార్గం చూడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి శివయ్య కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ పిలుపు మేరకు రాష్ట్రంలోని అందరూ ఎమ్మెల్యేలకు ఉద్యోగుల సమస్యల పరిష్కార నిమిత్తం వినతిపత్రం అందిస్తున్నామని ఇందులో భాగంగా బుధవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌నాయుడును కలిసి వినతిపత్రం అందించారన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నేను మీ రాష్ట్ర అధ్యక్షులు వారితో మాట్లాడుతాను. తప్పకుండా నేను రేపు జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఉద్యోగుల బకాయిలు మరియు సమస్యల గురించి ప్రస్తావిస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకు వెళ్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు దేవినేని నరేష్ బాబు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్ రెడ్డెమ్మ, జిల్లా మహిళా కార్యదర్శి ఎన్ శైలజ, కోశాధికారి ఉమా, చిత్తూరు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు పి మోహన్ వయని, బంగారుపాలెం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు సురేంద్ర నాథ్ రెడ్డి, బాలు, విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, సౌజన్య, జాయింట్ సెక్రటరీ విజయ్ కుమారి, కోశాధికారి దుర్గాప్రసాద్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టండి : బాలికల పాఠశాలను పరిశీలించిన కమిషనర్



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జీవకోనలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సమగ్ర శిక్ష నిధులతో జీవకోన లో రియల్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశీయ విద్యాలయం (అనాథ బాలికల పాఠశాలను), పారిశుధ్య పనులను బుధవారం సాయంత్రం పరిశీలించారు. తల్లి దండ్రులు లేని సుమారు 85 మంది బాలికలతో ఈ పాఠశాల, హాస్టల్ నిర్వహిస్తున్నామని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలిపారు. బాడుగలు చెల్లించలేని స్థితిలో ఉన్నామని, మునిసిపల్ స్కూల్ లో అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, రక్షణ ఉండేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మునిసిపల్ స్కూల్ ను పరిశీలించి అవకాశం కల్పించేలా చర్యలు చేపడతామని తెలిపారు. జీవకొనలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజి కాలువలు శుభ్రం చేసి, చెత్త కుప్పలు ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఈ.రమణ, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గౌరీ శంకర్, సెక్టోరల్ ఆఫీసర్ మీనాక్షి, నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నేడు రెట్టపల్లిలో ఎంఎల్ఏ పర్యటన

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెలబల్లి రెట్టపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ శంఖుస్థాపన చేస్తారని మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం జరగనున్న కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఎస్ ఆర్ పురం మండల వీఆర్వో సంఘ అధ్యక్షుడిగా చంద్రబాబు

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండల వీఆర్వో సంఘ అధ్యక్షుడుగా చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అని ఎన్నికల అధికారి లోకనాథ పిళ్లై అన్నారు బుధవారం ఎస్ఆర్ పురం మండల వీఆర్వో సంఘ ఎన్నికలు నిర్వహించారు ఎన్నికల్లో ఎస్ఆర్ పుర రెవిన్యూ విఆర్వో చంద్రబాబును ఎస్ఆర్ పురం మండల విఆర్ఓ సంఘ అధ్యక్షుడుగా చంద్రబాబు, ఉపాధ్యక్షుడిగా లోకనాథరెడ్డి కార్యదర్శిగా గోపీనాథ్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం ,కోశాధికారిగా పవన్ కుమార్, ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి లోకనాథ పిళ్లై తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్ఆర్ పురం విఆర్ఓ సంఘం అధ్యక్షుడు చంద్రబాబు మాట్లాడుతూ మండలంలో మండలంలో విఆర్ఓల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తా వీఆర్వోలకు అండగా నేనుంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజ్ ఎంఆర్ఐ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సమిష్టి కృషితో గ్రామాభివృద్ధి సాధ్యం

**- ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి**



ఓజిలి,మేజర్ న్యూస్: గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించేలా అధికారులు దృష్టి సారించాలనిప్రజల తీర్పుతో గెలిచిన మనం, వారి సమస్యలను పరిష్కరించడంలో వెనకడుగు వేయకూడదు అని మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) గడ్డం అరుణా రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె అధ్యక్షత ఎంపీడీవో నారాయణరెడ్డి ఆధ్వర్యం వహించి, మండల అభివృద్ధిపై సుదీర్ఘంగా సమీక్షించారు. .సమావేశం ప్రారంభంలో గడిచిన మూడు నెలల్లో మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను నివేదిక రూపంలో అధికారులు సభకు వివరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారమేలక్ష్యంగాకృషిచేయాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణరెడ్డి,ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు, కుందాసొసైటీ అధ్యక్షులు పురుషోత్తం రాజు, ఓజిలి ఎంపీటీసీ బండి నవీన్, కుందా ఎంపీటీసీ శేఖర్, ఎంఈఓ శైలజ, వ్యవసాయ శాఖ అధికారి వరప్రసాద్, సిడిపీవో ఉమా మహేశ్వరి, ఏపీవో, ఏపీయం పద్మమ్మ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ సాయిరాం, పంజా వసంతకుమారి, గోవింద్ సుధా , ఉద్యానవన శాఖ అధికారిణి కయ్యాల శారద, విద్యుత్ శాఖ అధికారి అనిల్, వైద్య అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎయూలో బిటెక్ విద్యార్థి ఆత్మహత్య

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని రంగంపేట సమీపంలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో బీటెక్ చదివే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం సృష్టిస్తుంది. తాను చదువుతున్న హాస్టల్ భవనం నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఒంగోలుకు చెందిన బాలాజీ (20) అనే విద్యార్థి మోహన్ బాబు యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్నాడు. యూనివర్సిటీ ఎదురుగా ఉన్న బాలాజీ ప్రైవేట్ హాస్టల్లో ఉంటున్నాడు. ఏం జరిగిందో తెలియదు కానీ ఈరోజు వేకువ జామున బాలాజీ హాస్టల్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో హుటావుటిన బాలాజీని తిరుపతి ఆసుపత్రికి తరలించగా బాలాజీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలివి రాలేదు. ప్రేమ కారణమా, లేక హాస్టల్ యజమాన్యం వేధింపులు కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## శ్రీ కళ్యాణవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**- అన్ని విభాగాల సమన్వయంతో విజయవంతం చేయాలి**
**: టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 8 – 16వ తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జేఈవో బుధవారం అధికారులతో ఆలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఫిబ్రవరి 8వ తేదీన ధ్వజారోహణంతో ప్రారంభమై, ఫిబ్రవరి 16వ తేదీన ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలకు రాజీలేని విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీనివాసమంగాపురం పరిసర ప్రాంతాల గ్రామాల్లో ప్రచార రథాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. తిరుమల తరహాలో భక్తులను ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ విశిష్టత, బ్రహ్మోత్సవాలు, వాహన సేవల ప్రాముఖ్యత తదితర అంశాలపై ఎస్వీబీసీ , సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. అదేవిధంగా, తిరుపతి ప్రధాన ప్రాంతాల్లో, శ్రీనివాసమంగాపురం నలుమూలల విద్యుత్ అలంకరణలు చేపట్టాలని సూచించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 12వ తేదీన గరుడసేవ రోజున అలంకరించేందుకు లక్ష్మీహారం శోభాయాత్ర, గోదాదేవి మాలలను ఊరేగింపుగా తీసుకొచ్చే మార్గాలను ముందస్తుగా పరిశీలించాలన్నారు. హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతి రోజూ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు, వాహన సేవల ముందు భజనలు, కోలాటాలు భక్తులను ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఆలయ అర్చకులు శ్రీ బాలాజీ రంగాచార్యులు, డెప్యూటీ ఈవోలు వి.ఆర్. శాంతి, శ్రీ సెల్వం, ఎస్వీబీసీ ఇన్ చార్జ్ సీఈవో డి. ఫణికుమార్ నాయుడు, ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, విజివో గిరిధర్, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్, ఏఈవో గోపీనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా ఆరోగ్య కేంద్రం తనిఖీ

**గుడిపాల మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వ్యాధినిరోధక టీకా అధికారి (డీఐఓ) డా. హనుమంతరావు బుధవారం మండల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో టీకా సూదుల నిల్వలను పరిశీలించి, అవసరానికి సరిపడే విధంగా స్టాక్ ఉన్నదని సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలు పుట్టిన వెంటనే మొదలుకొని ఎదుగుదల దశ వరకు షెడ్యూల్ ప్రకారం ప్రతి ఒక్క ఏఎన్ఎం బాధ్యతగా టీకాలు వేయాలని ఆయన సూచించారు. అలాగే బుధ, శనివారాల్లో గ్రామాలకు టీకాలు తీసుకువెళ్లే సమయంలో కోల్డ్ చైన్‌ను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. టీకాల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఈ తనిఖీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, డెలివరీ వార్డును డా. హనుమంతరావు పరిశీలించారు. పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాల శాతం మరింత పెంచాలని వైద్య అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్, ప్రోగ్రాం ఆఫీసర్ రవి, హెల్త్ సూపర్వైజర్ బాల సూర్యనారాయణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ త్రిలోక్, ఎల్టీ పవిత్ర, స్టాఫ్ నర్స్ ఉమామహేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలోని గ్రంధాలయాలన్నింటిని డిజిటలైజేషన్ చేస్తాం...

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ గురువారెడ్డి...**



**తిరుపతి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి గ్రంథాలయాలు అన్నింటిని త్వరలో డిజిటలైజేషన్ చేస్తా మని నూతనంగా ఉమ్మడి జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన రెడ్డి వారి గురువారెడ్డి తెలిపారు. బుధ వారం తిరుపతిలోని ప్రధాన గ్రంథాలయంలో రెడ్డి వారి గురువారెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతల ప్రమాణోత్సవ కార్యక్రమానికి రాష్ట్రవంలోని పలు జిల్లాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నామినేటెడ్ పదవులు కలిగిన నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తాను 32 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కోసం రాత్రింబవళ్లు అహర్నిశలు కష్టపడుతున్నా నని చెప్పారు. తాను మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం పనిచేశానని, నాకు దైవ సమానులైనటువంటి సీఎం చంద్రబాబు యువనేత లోకేష్ నందమూరి బాలకృష్ణల ఆశీస్సులతోనే గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అవకాశం దక్కిందని చెప్పారు. మంత్రి చంద్రబాబు నాయుడు మీద ఉన్న విశ్వాసంతోనే ఆయన చిత్రపటాన్ని పట్టుకొని ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు గురువారెడ్డి పార్టీ కోసం అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్ చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీపతి బాబు రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర మాజీ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ డి సి ఎం ఎస్ చైర్మన్ జయప్రకాష్ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ కోలా ఆనంద్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, బి.ఎం.ఆర్ ట్రావెల్స్ అధినేత బొడుగు ముని రాజా యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఉచిత టైలర్ శిక్షణ ప్రారంభం

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** మబ్బు సూర్యనారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారు అనేక సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా రాజ్యలక్ష్మి హోల్ హోటల్ విక్రమ్ తిరుపతి నందు బుధవారం ఉపాధి పథకం కింద ఉచిత శిక్షణ కేంద్రం కొత్త బ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ యశ్వంత్ మాట్లాడుతూ మీ దగ్గరకు వచ్చి శిక్షణ నేర్పించే వాళ్ళు చాలా తక్కువ మీరు ఎంతో అదృష్టవంతులని, క్రమం తప్పకుండా టైలరింగ్ శిక్షణ నేర్చుకుని ఉపాధి అవకాశాలు పొందాలని ఆయన సూచించారు. అనంతరం మబ్బు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తన చారిటబుల్ ద్వారా నాలుగు సంవత్సరాలుగా దాదాపుగా 300 మంది పైగా మహిళలు ఉచితంగా నేర్చుకొని ఉపాధి అవకాశాలు పొందుతున్నారని ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సీఈవో డా.యశ్వంత్, ట్రస్ట్ చైర్మన్ మబ్బు సూర్యనారాయణ రెడ్డి, అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపక కార్యదర్శి నారాయణరెడ్డి, ట్రస్ట్ కో ఆర్డినేటర్ రేవంత్ 50 మంది మహిళలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి అందరి సహకారం అవసరం

**- ఎంఎల్ఏ డాక్టర్ పాశం**



**గూడూరు, మేజర్‌న్యూస్:** పార్టీ శాస్వతం కానీ వ్యక్తులు కాదని శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో పార్టీ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ క్యాడర్ కష్టపడి పనిచేస్తేనే నాయకులు ముందుకు వెళతారని తెలిపారు. కార్యకర్తల కష్టాన్ని మరిచి పోయే ప్రశక్తే రాదని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు. నాయకులు వస్తుంటారు పోతుంటారు కాని కార్యకర్తలు పార్టీకి బలం... శాస్వతమని తెలిపారు. ఎన్నికల్లో తనకు కోసం కష్టపడిన కార్యకర్తలను విస్మరించేది లేదన్నారు. గ్రామాల్లో వర్గాలుగా విడి పోయి పార్టీకి ఇబ్బందులు కలిగించరాదని అలాంటి పరిస్థితులు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే చర్చించి తగిన పరిష్కారం చేస్తానన్నారు. పార్టీలోకి ఎవరు వచ్చినా తీసుకుంటామని అయితే మొదటి నుంచి కష్టకాలంలో పార్టీ కోసం ఉన్న వాళ్లకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. గ్రామస్థాయిలో కార్యకర్తలే నాయకులని వాళ్లకు తెలియకుండా ఏమీ చేసేది ఉండదన్నారు. ఈసమావేశంలో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, గుండాల లీలావతి, కోడిపర్తి కల్పన, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, అబ్దుల్ రహీమ్, వాటంబేడి శివకుమార్, చంద్రమౌళినాయుడు, మస్తాన్‌నాయుడు, దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, చిల్లకూరు పట్టాభిరెడ్డి, పలగాటి భాస్కర్‌రెడ్డి, నరసింహులు, నెల్లటూరు చిరంజీవి, జలీల్‌అహ్మద్, కొండా రామచంద్రారెడ్డి, పచ్చా వెంకటేశ్వర్లునాయుడు, మేకల కుమార్, సతీష్‌యాదవ్, అమర్‌నాథ్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు శ్రీకాళహస్యం ఏమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్. దేవస్థానం కార్య నిర్వహణ అధికారి టి.బాపిరెడ్డి. పాలకమండలి సభ్యులు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రికను ఆహ్వా



నించారు. శ్రీకాళహస్తి క్షేత్రంలో ఫిబ్రవరి 10 నుంచి 23 వరకు అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీకాళహస్తీశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యఅతిథిగా పాల్గొనాల్సిందిగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి కృపాకటాక్షాలు పొందుతూ, ఈ లోక కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీకాళహస్తీశ్వర ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మన స్ఫూర్తిగా కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయం ఆంధ్రప్రదేశ్‌లో నెంబర్ వన్ ఆలయంగా నిలవడంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కృషి ఎంతో ఉందని ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించి, భక్తులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి కృపాకటాక్షాలు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, వాయులింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి పథంలో సాగుతున్న విధానంపై సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన పలు సూచనలు చేస్తూ, ప్రభుత్వపరంగా ఎల్లప్పుడూ తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి ఆలయం రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం పట్ల మరోసారి బొజ్జల సుధీర్



రెడ్డిని అభినందించి, భవిష్యత్తులో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అందజేసి, ఈ మహోత్సవానికి తప్పక విచ్చేయాలని కోరారు.

### శ్రీకాళహస్తి మహాశివరాత్రికి మంత్రులకు ఎమ్మెల్యే ఆహ్వానం

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి నెల10 తేదీ నుండి 23 వతేదీ వరకు జరుగుతాయి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల



వెంకటసుధీర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ మంత్రులు, శాసన సభ్యులకు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలును అందించి వారిని శివరాత్రికి రమ్మని ఆహ్వానించడం జరిగింది.


### శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. ఈఓ టి.బాపిరెడ్డి. చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, దేవస్థానం వేద పండితులు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగిం ది. ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్లాల్. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడులకు ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బోర్డు సభ్యులు గోపీనాథ్, మురళి, నాగరాజు, రాఘవయ్య, కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, డీఈఓ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# ఏపీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లకు షెడ్యూల్ విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పలు యూనివర్సిటీలల్లో పీజీ, యూజీ, ఇంజనీరింగ్‌తో పాటు పలు కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించే ఏపీ కామన్ ఎంట్రన్స్ టెస్ట పేరుతో నిర్వహించేప్రవేశపరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి ఏపీసెట్-2026కు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ, పరీక్షల తేదీలను విడుదల చేసింది. ఈ మేరకు విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ఉన్నత విద్యామండలి అధికారిక వెబ్సైట్ను సంప్రదించాలని అధికారులు సూచించారు.



| ప్రవేశ పరీక్ష | దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం | పరీక్ష నిర్వహించు తేదీలు |
|---|---|---|
| ఏపీ పీజీసెట్ | ఈనెల 9వ తేదీ నుంచి | మే 8 నుంచి మే 11వ తేదీవరకు |
| ఏపీ లాసెట్ | ఈనెల 12వ తేదీ నుంచి | మే 5వ తేదీ |
| ఏపీ ఎడ్‌సెట్ | ఈనెల 11వ తేదీ నుంచి | మే 5వ తేదీ |
| ఏపీ పీజీఈసెట్ | ఈనెల 6వ తేదీ నుంచి | ఏప్రిల్ 28 నుంచి 30వరకు |
| ఏపీ ఐసెట్ | 5వ తేదీ(గురువారం నుంచి) | మే 2వ తేదీ |
| ఏపీపీఈసెట్ | ఈనెల 13వ తేదీ నుంచి | జూన్ 3వ తేదీ |
| ఏపీ ఈసెట్ | బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి | ఏప్రిల్ 23 వ తేదీ |
| ఏపీఈఏపీ సెట్ | బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి | మే 12 నుంచి 20వరకు |

# గుడిపాల పీహెచ్‌సీలో క్యాన్సర్ అవగాహన

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డా.సంధ్య



ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్‌సంధ్య మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహాలను తొలగిస్తూ, ముందస్తు గుర్తింపు, నివారణ చర్యలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ బాలసూర్యనారాయణ, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో చికిత్స సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం: ఎమ్మెల్యే

**గంగాధర నెల్లూరు మేజర్‌న్యూస్:** నియోజకవర్గం అభివృద్ధే నా లక్ష్యం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. బుధవారం గంగాధర నెల్లూరు ఎంపీడీఓకార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో 76 మంది లబ్ధిదారులకు రూ.66లక్షల చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పంపిణీ చేశారు.



ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం సంక్షేమం అభివృద్ధి రెండు చేసుకుంటూ అభివృద్ధి బాటలో ముందుకెళుతుందన్నారు. అనంతరం బ్యాటరీసైకిళ్లను పంపిణీ కార్యక్రమంను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమనాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాస్, సింగల్ విండో చైర్మన్ మోహన్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కోదండ రెడ్డి, యువ నాయకుడు హరీష్ యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ జ్యోతి యాదవ్, పెనుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుల్ నాదన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీయాజ్ అలీ, నియోజకవర్గంలోని ఐదు మండలాల టిడిపి అధ్యక్షులు శివా నాయుడు, చంగల్‌రావ్ యాదవ్, జయశంకర్ నాయుడు, రుద్రయ్య నాయుడు, మోహన్ మురళి, పార్లమెంట్ టిఎన్టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, జిల్లా క్రిస్టియన్ సెల్ కార్యదర్శి శాంత్ కుమార్, ఎమ్మార్వో శ్రీనివాసులు, వెలుగు ఏపీఎం ఫరీద్ మస్తాన్, టిడిపి నాయకులు గోపి, శంకర్, దాసరపల్లి శంకర్, మునస్వామి పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని భావిభారతావనికి అందించాలి : జేఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శాస్త్ర సంప్రదాయాలకు సాంకేతికతను జోడించి వారసత్వ సంపదను సంరక్షించి భావిభారతా వనికి అందించాలని టీటీడీ ఇంచార్జి ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. ఎస్వీ వేదిక వర్సిటీలో మూడు రోజులు జరగనున్న అర్చక శిక్షణా తరగతులను ఆయన వీసీ రాణి సదాశివమూర్తితో కలసి జ్యోతిప్రజ్వలన చేసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీటీడీ పరిధిలోని పలు ఆలయాలలో విధులు నిర్వహిస్తున్న అర్చకులు, పరిచారకులు, వేద పారాయణ దారులు నిత్యం నిర్వహించే కైంకర్యాలను మరింత నియమబద్ధంగా నిర్వహించేందుకు



శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగపడ తాయన్నారు. ఇందులో 35 మంది అర్చకులు, పరిచారకులు, 15 మంది వేద పారాయణదారులకు మూడు రోజులు పునఃశ్చరణ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త అంశాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకునేం దుకు దోహదపడతాయన్నారు. శ్రీఆదిశంకరాచార్యులు, శ్రీరామానుజాచార్యులు, శ్రీమధ్వాచార్యులు వంటి మహనీయులు కాపాడుతూ వచ్చిన సనాతన సంప్రదాయాన్ని భక్తులకు, సమాజానికి చేరవేయడంలో ఈ శిక్షణా తరగతులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఆగమ పరిచయం, ఆగమాలు, వైఖానసం, నిత్యపూజ విధానం, పంచసూక్తాలు, సంధ్యావందనం, గోత్రప్రవరలు, అగ్ని ప్రతిష్ఠాపన, నవ్యశేషాంశములు, అష్టో త్తర, ఆశీర్వచన మంత్రాలు, ఉచ్చ రణ సంస్కృత పరిజ్ఞానం, కల్యాణోత్స వంలో లాజహోమ ప్రధాన హోమాలు, తిరుమల శ్రీవారి ఆలయ ఉత్సవాలు, సంప్రదాయాలు, బ్రహ్మో త్సవం, గృహ అర్చన, బింబ ప్రతిష్ఠ, వైశిష్ట్యం, జ్యోతిష్య శాస్త్రం, నిత్యార్చన, శిక్షణ నిర్ధారణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి వైఖానస ఆగమ సలహాదారు డా.భావనారా యణ చార్యులు, ధర్మగిరి వేద పాఠశాల ప్రిన్సిపాల్ కుప్పా శివ సుబ్రహ్మణ్యం అవధాని, వేద వర్సిటీ రిజిస్ట్రార్ పోకల భాస్కరుడు, శ్వేత ఇంఛార్జ్ డైరెక్టర్ సువర్ణమ్మ, డిప్యూటీ ఈవో (జనరల్) ఏ.శివప్రసాద్ పాల్గొన్నారు.

# రాజముద్ర ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలని పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**గంగవరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కల్లుపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి రాజముద్ర ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రస్థాయిలో గాని, జిల్లా స్థాయిలో గాని, మండల స్థాయిలో గాని జరిగినటువంటి గ్రీవెన్స్ ప్రోగ్రాములులో నూటికి 99 మంది ఇచ్చిన అర్జీలన్నీ కేవలం రెవెన్యూకి సంబంధించినవి మాత్రమే. పార్టీ ఆఫీస్‌కి వచ్చి కలిసే వారు కూడా కేవలం రెవిన్యూ సమస్యలతోనే వస్తున్నారు. ఇలాంటి పరిస్థితికి పూర్తి కారణం గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పబ్లిసిటీ పిచ్చి. ఆయన పబ్లిసిటీ పిచ్చితో పూర్తిగా సర్వేలు చేయకుండా, పూర్తి నివేదికలు లేకుండా ఫోటోలు వేసుకునే క్రమంలో పూర్తిగా తప్పుడు సమాచారంతో ముద్రించి, ఆఖరికి సర్వే రాళ్ళు మీద కూడా అతని ఫోటోలు వేసుకొని ఆ పబ్లిసిటీ పిచ్చిని ప్రజల భావోద్వేగాల మీద రుద్దరూ. గత ప్రభుత్వంలో చేసిన తప్పులని సరిదిద్దు పూర్తికా రాజముద్రం ఉన్న పట్టాదారు పాసు పుస్తకంలో ఎటువంటి అవకతవకలు ఉన్న అక్కడికే వచ్చి సమస్యని పరిష్కరించే మార్గంగా ఈ ప్రభుత్వం ఏర్పడిన 18నెలల నుండి పూర్తిగా వీటి మీద దృష్టి సారించి రైతుల కష్టాలను తగ్గించడానికి ప్రయత్నిస్తూనే ఉంది. ఈ పాసుపుస్తకంలో కూడా ఎటువంటి అవకతవకలు ఉన్న మీకుఎప్పుడు రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారు. నేను కూడా ఎప్పుడు పార్టీ ఆఫీసులో మీకు అందుబాటులో



ఉంటాను. మీ సమస్యలని అప్పుడే పరిష్కరించే మార్గంగా ముందుకు వెళ్తామని అదే ప్రకారమే కొత్త రాజముద్రగల పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామనని అటు చంద్రబాబునాయుడు కూడా క్యాబినెట్‌లోగాని మంత్రివర్గంలోగాని పదే పదే రెవిన్యూ గురించి చర్చిస్తున్నారు. ఈ పంచాయతీలో 783 పట్టాదారు పాసుపుస్తకాలు ఉంటే ఇప్పుడు కేవలం 83 ఇస్తున్నాం. అంటే సమస్యలు ఎక్కడ రాకుండా పూర్తి నిబద్ధతతో రైతులు పూర్తిగా సాటిస్ఫై అయ్యే విధంగా పాసుపుస్తకాలు ముద్రించి ఇస్తున్నామని ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో ఆర్డీఓ, ఎమ్మార్వో రేఖ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ సోమశేఖర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు బెజవాడ భరత్,సతీష్ నాయుడు, పత్తికొండ హరి, సెల్ రవి, నాయకులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గురజాల జగన్ మోహన్ చాణిక్యం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్



మోహన్ రాజకీయ చాణిక్యానికి మరోసారి నిదర్శనం కనిపించింది. మొన్నటి వరకు వైసీపీ ఆధీనంలో ఉన్న గుడిపాల మండల పరిషత్ అధ్యక్ష పదవిని తెలుగుదేశం పార్టీ (కూటమి ప్రభుత్వం) ఘనంగా కైవసం చేసుకుంది. ఎమ్మెల్యే జగన్ మోహన్ వ్యూహాత్మకంగా వ్యవహరించి, మండలంలోని ఎంపీటీసీ సభ్యులను కూటమి వైపు తిప్పడంలో పూర్తిగా విజయవంతమయ్యారు. ఈ క్రమంలో బుధవారం గుడిపాల మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఎంపీపీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. ఎన్నికల అధికారి చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్నికల పరిశీలకులు, ట్రైన్ కలెక్టర్ సమక్షంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో మొత్తం 12 మంది ఎంపీటీసీ సభ్యుల్లో ఒకరు గైర్హాజరు కాగా, మిగిలిన 11 మంది ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా గుడిపాల ఎంపీటీసీ సభ్యుడు గొల్ల హరిప్రసాద్‌ను ఎంపీపీగా ఎన్నుకున్నారు. దీంతో గుడిపాల మండలంలో రాజకీయ పటంపై తెదేపా కూటమి పట్టు మరింత బలపడింది. ఎంపీపీ ఎన్నిక ఫలితం వెలువడగానే కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు కాల్చుతూ, మిఠాయిలు పంచుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

**కూటమి ప్రభుత్వ అభివృద్ధే విజయానికి కారణం...** ఎంపీపీ ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెదేపా, కూటమి పార్టీల నాయకులతో కలిసి విలేకరులతో సమావేశం నిర్వహించారు ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. ప్రభుత్వ పనితీరును చూసే వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు కూడా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారన్నారు. గుడిపాల మండలంలో ప్రతిపక్షం లేకుండా చేయడంలో పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేశాయన్నారు. అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా కలిసి వచ్చే ప్రతి ఒక్కరినీ కలుపుకొని గుడిపాల మండలాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపీపీగా ఎన్నికైన గొల్ల హరిప్రసాద్‌ను అభినందిస్తూ, అందర్నీ కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్య క్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, భాజపా జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, గుడిపాల మండల తెదేపా అధ్యక్షుడు సుబ్బానాయుడు, గుడిపాల మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఎక్స్ ఎంపీపీ అనిల్ కుమార్ చౌదరి, దీప శ్రీ,,సింగిల్ విండో చైర్మన్ ప్రతాప్ నాయుడు, నాయకులు ధన సింగ్, బాల బాలసుబ్రమణ్యం యాదవ్, బాలాజీ నాయుడు, పీటర్, నాగరాజు యాదవ్, శివ, శంకర్ చందు, ప్రతీప్,నాగరాజు ,చల్లా రామాపురం హరి, దొరబాబు, పృద్వి , కార్తీ, ఆది, సురేష్ ,తెదేపా, భాజపా, జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీలకు చెత్త సేకరణ ట్రైసైకిళ్ల పంపిణీ

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గ్రామాల పారిశుద్ధ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో అందించిన 20 చెత్త సేకరణ ట్రైసైకిళ్లను బుధవారం గుడిపాల మండల పరిషత్ కార్యాలయం వద్ద సంబంధిత గ్రామ పంచాయతీలకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, చెత్త సేకరణలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఉత్పత్తి అయ్యే చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించి, చెత్త నుంచి సంపద తయారు చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. స్వచ్ఛతతోనే ఆరోగ్యం సాధ్యమని, పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శిరీష, తెదేపా జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, గుడిపాల మండల తెదేపా అధ్యక్షుడు సుబ్బారాయుడు, కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

(మొదటిపేజీ తరువాయి)

ఆర్డీఓ కిరణ్మయి చిట్టమూరు తహసిల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఆటస్థలం పాఠశాలకు చెందిందేనని, పాఠశాల నిధులతో ఆట స్థలాన్ని అభివృద్ధి చేసినట్లు స్థానిక ప్రధానోపాధ్యాయులు ఆర్డీవోకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు.విచారణ వెంటనే స్థానిక పంచాయతీ కార్యదర్శి, గతంలో ఇక్కడ పనిచేసిన సచివాలయ సర్వేయర్‌లు ఆక్రమణదారులతో కుమ్మక్కై బోగస్



పత్రాలు సృష్టించి పాఠశాల ఆటస్థలాన్ని కొట్టేసేందుకు కుట్రలకు పాల్పడుతున్నారని స్థానికులు పలువురు ఆరోపించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న 500మంది విద్యార్థులకు పైగా ఉన్న మెట్టు ఉన్నత పాఠశాలకు ఆధారమైన ఆటస్థలం ఆక్రమణకు పాల్పడడం హేయమైన చర్యని వాపోయారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మెట్టు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు ప్రతి సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణతో ప్రశంసలందుకుంటూ,జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధిస్తున్న మెట్టు పాఠశాల ఆటస్థలం ఆక్రమణకు గురవుతున్నా కాపాడాల్సిన వారు కాసుల కక్కుర్తితో కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. స్థానిక తహసిల్దారు పర్యవేక్షించి కట్టడాలు నిలిపివేయాలని ఆదేశించినా, అక్రమ కట్టడాలు, మట్టి, ఇటుకలను తొలగించకపోవడంపై ఫిబ్రవరి 2వతేదీ సోమవారం పిజిఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణకు గురైన పాఠశాల ఆట స్థలాన్ని విడిపించి, అధికారుల అక్రమాలు, కుట్రలపై విచారించి న్యాయం చేయాలని స్థానికులు పలువురు కోరుతున్నారు.

# నాకు ప్రాణ హాని ఉంది రక్షణ కల్పించండి

(మొదటిపేజీ తరువాయి)

బెదిరింపులుకు గురి చేసి నాన ఇబ్బందులు పెట్టారన్నారు.ఇది జీర్ణించుకోలేక అవినీతి పోలీసు అధికారుల మీద చర్యలు తీసుకోవాలని పూర్తి రికార్డర్ డేటాతో ఏసిబి వారిని ఆశ్రయించమన్నారు. ఏసిబి వెంటనే స్పందించి నాయుడుపేట పట్టణంలో అవినీతి అధికారులైన సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబిను, హెడ్ కానిస్టేబుల్ రామ్ మోహన్‌ను అరెస్ట్ చేసి నాకు న్యాయం చేసారన్నారు. అప్పటి నుండి అరెస్ట్ కాబడిన పోలిస్ అధికారులు నాయుడుపేట పట్టణంలో కొంతమంది మధ్యవర్తుల చేత నీ ఇల్లు ముట్టడిస్తాం, నీ అంతు చూస్తామంటూ బెదిరింపు



కాల్స్ వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాతో పాటు ప్రెస్‌మీట్ మాట్లాడిన వారిని పోలిస్ స్టేషన్‌కు పిలిపించి ఇంచార్జ్ సిఐగా విధులు నిర్వహిస్తున్న సంఘమేశ్వర్ రావు తప్పుడు కేసులు బనాయించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇలాంటి బయానక పరిస్థితిలో ఉన్న నాకు నా నివాసంకి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని సీయం చంద్రబాబు నాయుడుకు, హోం శాఖ వారికి, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికు, పోలిస్ శాఖ వారికి చేతులు జోడించి కోరారు. అనంతరం న్యాయం జరగకపోతే హైకోర్టును కూడా ఆశ్రయిస్తామన్నారు.

# అభివృద్ధిని చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు కోరుకున్నారు

**వైసీపీ ప్రభుత్వంలో కాగితపు లెక్కలకే అభివృద్ధి పరిమితం : ఎమ్మెల్యే పులివర్తి నాని**




**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలు అభివృద్ధిని కోరుకున్నారని, గత వైసిపి ప్రభుత్వం కాలంలో అభివృద్ధి కాగితాలకే పరిమితమైందని, స్వీట్లు, శావరీలతో ప్రజలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మభ్య పెట్టారని చంద్రగిరి శాసనసభ్యులు నాని తీవ్రస్థాయిలో ఆరోపించారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ గ్రామపంచాయతీ నారా చంద్రబాబు నాయుడు కాలనీలో నూతనంగా సీసీ రోడ్డు నిర్మించేటకు ప్రభుత్వం ఐదు కోట్ల నిధులు మంజూరు చేసింది.




సిసి రోడ్ల నిర్మాణాలను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే నాని బుధవారం ఉదయం చేశారు. మండల పార్టీ నాయకులు అధికారులు స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సిసి రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యేను స్థానికులు పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు.చంద్రగిరి మండలంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా రూపొందించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో సుమారు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగింది అని తెలిపారు. ఎన్టీఆర్ కాలనీలో ఏ విధంగా అభివృద్ధి చేశామో... అదే విధంగా నారా చంద్రబాబు నాయుడు కాలనీని కూడా అభివృద్ధి చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాపూరి ప్రసాద్‌పై ఫోర్జరీ కేసు నమోదు

**తిరుపతి కరస్పాండెంట్, మేజర్‌న్యూస్:** తిరుపతి వైఎస్ఆర్ పార్టీకి చెందిన ఎస్సీ కమిటీలో ఉన్న రాపూరిప్రసాద్, ఓ ఇంటికి సంబంధించిన నకిలీ పత్రాలు తమ కుటుంబ సభ్యుల పైన సృష్టించి, లీలా మహల్ సర్కిల్‌లో ఉన్న ఓ ప్రైవేట్ బ్యాంకులో రూ.50లక్షల లోన్‌కు అప్లై చేయగా, బ్యాంకుకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టుగా అవి నకిలీ పత్రాలని తెలిసింది. దీంతో ఆ బిల్డింగ్‌కు సంబంధించిన యజమాని రిటైర్డ్ ఎస్పీ పిసి స్వామి, తన బిల్డింగును రాపూరి ప్రసాదుకు తెలిసిన చైతన్య అనే వ్యక్తికి బాడుగకు






ఇవ్వడం జరిగిందని, అయితే బడుగు కూడా సక్రమంగా చెల్లించకుండా ఇంకా రూ.20లక్షలు చెల్లించాల్సి ఉందని దీనిపైన ఈస్ట్‌స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని తెలిపారు. అయితే వెంటనే తన బిల్డింగుపై నకిలీ పత్రాలు సృష్టించి లోనుకు అప్లై చేసి బ్యాంకు వారిని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు అని చెప్పి బెదిరించి లోను మంజూరు చేయమని, ఒత్తిడి తేవడంతో వారు క్షేత్రస్థాయిలో విచారణలో నా దృష్టికి ఈ సంఘటన తేవడం జరిగింది. జరిగిన సంఘటనపై ఈస్ట్ స్టేషన్లో పోలీస్ సెక్షన్లుతో రాపూరి రాజేష్, ప్రసాద్, చైతన్య, రాజేశ్వరిపై కేసు నమోదు చేశారు.








# సాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటు ఘనత చంద్రబాబుదే

- సాగునీటి కోసం 22 నెలల్లో 12,500 వేల కోట్లు ఖర్చు చేసిన కూటమి
- రాయలసీమకు తీరని అన్యాయం చేసిన జగన్ ప్రభుత్వం
- ఎత్తిపోతల పథకంపై చిత్తశుద్ధి లేని వైకాపా
- పెద్దపంజాణి మండలంలో అమ్మళ్ళ చెరువు జలహారతిలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలనలో రాయలసీమలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులు చెరువులు జలకలతో కలకలలాడుతున్నాయని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపంజాణి మండలంలోని రాజు పల్లి పంచాయతీ కమ్మినయనపల్లి వద్ద హంద్రీనీవా జలాలతో అమ్మళ్ళ చెరువు నిండడంతో రైతులు, కూటమి నాయకులతో కలిసి ఆయన బుధవారం జల హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అంశంపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాలకు సాగు నీటిని అందించాలని అప్పట్లో ఎన్టీఆర్ బీజం వేయగా దాన్ని చంద్రబాబు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 22 నెల కాలంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం 12,500 వేల కోట్లను కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని గుర్తు చేశారు. దీంతో కూటమి ప్రభుత్వ పాలనలో రాయలసీమలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులు చెరువులు జలకలను సంతరించుకున్నాయని, దాదాపు 446 టీఎంసీల నిల్వ సామర్థ్యానికి గాను 366 టిఎంసిల నీరు రాయలసీమ ప్రాజెక్టుల్లో నిల్వచేసి రికార్డ్ సృష్టించామన్నారు. రాయలసీమకు జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో గేట్లు పెట్టి ష్టంట్లు చూపి తీరని ద్రోహం చేసిందని విమర్శించారు.రాయలసీమలోని తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి, వెలుగోడు బ్రహ్మ సాగర్ లాంటి ప్రతి ప్రాజెక్టు వెనుక నాడు ఎన్టీఆర్ నేడు చంద్రబాబుల దృఢమైన సంకల్పం ఉందన్నారు. ప్రతి సంవత్సరం సముద్రంలో కలిసిపోతున్న సుమారు 3000 టీఎంసీల నీటిలో నుండి 200 టీఎంసీల నీటిని ఎత్తిపోతల ద్వారా రాయలసీమ శాశ్వత అవసరాలను తీర్చాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని తెలిపారు. అయితే రాయలసీమ అభివృద్ధి విషయంలో వైకాపాకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై వైకాపా దుష్ప్రచారాన్ని చేయడం తగదని హితవు పలికారు. వైకాపా నేత జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సలహాలు సూచనలు అందించాలే గాని బురదజల్లే ప్రయత్నం చేయడం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో బాలాజీ, హెచ్ ఎన్ ఎస్ ఎస్ డి ఈ ఈ సెల్వ రాజు, ఇరిగేషన్ డిఈ చోక్లా నాయక్, ఏఈలు హరిప్రసాద్,మహేష్ కుమార్, వెంకటరమణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ మరియు నాయకులు ఆనంద్, చలపతి, మురహర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీరాములు, రోజా రెడ్డి, భాను ప్రతాప్ రెడ్డి, నాగిరెడ్డి, జయరాం రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, బావాజాన్, జనసేన శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిటీ పరిధిలో గ్రావెల్ రవాణా చేస్తున్న టిప్పర్ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

**బి ఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా సత్యవేడు శ్రీ సిటీ ప్రాంతాల్లో ప్రయాణిస్తున్న వాహనాల పత్రాలు పర్మిట్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, బీమా, ఆంధ్రప్రదేశ్ వాహన పన్ను (ట్రా ఖుఇ) మొదలైనవి సవివరంగా తనిఖీ చేయడం జరిగింది.తనిఖీల సమయంలో



నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పలు వాహనాలను గుర్తించి, సంబంధిత వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ తనిఖీల ద్వారా చలాన్ ఫీ మరియు పన్ను రూపంలో రూ. 69620/- వసూలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రావెల్ రవాణా చేస్తున్న వాహన యజమానులు, ఆపరేటర్లు మరియు డ్రైవర్లకు మోటారు వాహనాల తనిఖీ అధికారి ముఖ్యమైన సూచనలు జారీ చేశారు.స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాహనాల రాకపోకలు నిర్వహించాలి.ధూళి మరియు శబ్ద కాలుష్యం తగ్గించే విధంగా అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నిబంధనలను అతిక్రమించే వాహనాలపై ఇలాంటి ప్రత్యేక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని మోటారు వాహనాల తనిఖీ అధికారి శ్రీ పి. చంద్ర శేఖర్ తెలిపారు.

## గోడ పత్రిక ఆవిష్కరణ

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిద్దాం - ఊరి బడిని కాపాడుకుందాం నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ చేపట్టిన విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం గోడపత్రికను




పెద్దపంజాణి మండల కేంద్రంలోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం యుటిఎఫ్ నాయకులు విడుదల చేసారు. పిల్లలకు ఉచిత, నాణ్యమైన విద్యను అందించడానికి యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు నడుంబిగించడాన్ని మండల అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంస్కృతం భారతీయ సంస్కృతికి నిలయం

-ఘనంగా ప్రారంభమైన టాలెంట్ ఫెస్ట్-2026




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సంస్కృతం భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలకు నిలయమని విశ్రాంత జార్ఖండ్, ఒడిస్సా హైకోర్టు చీఫ్ జస్టిస్, జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు జస్టిస్ బిద్యుత్ రంజన్ షడంగి అన్నారు. జాతీయ సంస్కృత వర్సిటీలో నాలుగు రోజుల పాటు జరగనున్న ఇండియన్ సాంస్క్రిట్ స్టూడెంట్ టాలెంట్ ఫెస్ట్-2026 బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరు కాగా మహర్షి పాణిని సంస్కృత, వైదిక విశ్వవిద్యాలయం ఉజ్జైన్, మధ్యప్రదేశ్ వైస్-చాన్సలర్ ప్రొ.శివశంకరమిశ్ర విశ్వవిద్యాలయం విసి ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంస్కృతంలో అనేక విషయాలు దాగి ఉన్నాయని, ప్రత్యేకించి దేశాన్ని ఏకంగా ఉంచడానికి సాంస్క్రిట్ వన్ ఆఫ్ ది బెస్ట్ లాంగ్వేజ్ అని, సంస్కృతం మన ప్రాచీన సాంప్రదాయాలను సంస్కృతిని సంరక్షిస్తుందదన్నారు. మన భారతీయ సంస్కృతి చాలా బలమైనది కావడంతో భిన్నత్వంలో ఏకత్వంగా దేశం వెలుగొందుతోందన్నారు. భారతీయ సంస్కృతికి సంరక్షకులం మనమేనని వేరే వారు సంస్కృతాన్ని సంరక్షించలేరని అభిప్రాయపడ్డారు. మన భారతదేశాన్ని మనమే సంరక్షించుకోవాలని తెలియజేశారు. సర్వవిధ జ్ఞానం సంస్కృతంలో దొరుకుతుందని కేవలం మనం దాన్ని అన్వేషించాలని, జ్ఞానాన్ని కేవలం క్లాస్ రూమ్లకే గాక భాహ్య ప్రపంచానికి తెలియజేయాలని కోరారు. అనంతరం ప్రధాన వక్తగా పాల్గొన్న మధ్యప్రదేశ్ మహర్షి పాణిని సంస్కృత వైదిక వీసీ శివశంకరమిశ్ర మాట్లాడుతూ సంస్కృతం సర్వసిద్ధికి మూలమని, ఆధునిక భారతావనికి అవసరమైన అన్ని విషయాలు సంస్కృతంలో నిక్షిప్తమై ఉన్నాయని చెప్పారు. ప్రతి వ్యక్తి సంస్కృత వైభవం కొరకు పాటుపడాలని, ఈ పోటీల్లో విద్యార్థులు వివిధ శాస్త్రాల్లో ఉన్న జ్ఞానాన్ని వెలికితీసి, అధ్యయనం చేయనుండటం విశేషమని అభినందించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, రిజిస్ట్రార్ కె.వెంకటనారాయణ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్య : విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రేణిగుంట రోడ్డు లోని బాలాజీ నర్సింగ్ పారామెడికల్ కళాశాలలో డిప్లమా కార్డియాలజీ టెక్నీషియన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దిస్నంజలి (20) తన రూమ్ లో ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు మంగళవారం రోజు సుమారు 12, ఒంటి గంటలోపు నాయుడు పేట పెళ్లకూరు శిరసంబేడు గ్రామానికి చెందిన దిస్నంజలి సూసైడ్ నోట్ రాసి ఫ్యాన్ కు ఉరివేసుకున్నట్లు తెలిపారు. సంఘటన జరిగిన ఐదు నిమిషాలు వ్యవధిలో యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. విద్యార్థిని మృతి చెందిన సంఘటనపై వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆసుపత్రికి తరలించి విద్యార్థిని మృతి చెందిన రూమ్ లో వీడియో రికార్డింగ్ అవుతున్న సెల్ ఫోన్, రూము సీజ్ చేసి ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థిని మృతి చెందిన సంఘటన విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘం నాయకులు కళాశాల వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. కళాశాలకు వెళ్లకుండా హాస్టల్లో ఒంటరిగా విద్యార్థిని ఫ్యాన్ కు ఉరివేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతి దేహాన్ని రుయా ఆస్పత్రికి తరలించారు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఈస్టు ఎస్ఐ హేమాద్రి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి**

దిస్నంజలి ఉరివేసుకుని మృతి చెందిన సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని విద్యార్థి తల్లిదండ్రుల తరపున కరస్పాండెంట్ ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ సంఘటన జరిగిన వెంటనే కాలేజీ యాజమాన్యం తెలుసుకుని రూమ్ కి వెళ్లి పరిశీలించారు. విద్యార్థిని ఫ్యానుకు ఉరివేసుకున్నట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడకు చేరుకొని సెల్ ఫోను, రూమ్ సీజ్ చేసి విద్యార్థిని ఆస్పత్రికి తరలించారన్నారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారన్నారు. తల్లిదండ్రులను పిలిపించి వారిచే పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు సంఘటనా స్థలంలో ఉన్న ఆధారాలను సేకరించి సూసైడ్ నోటును స్వాధీనం చేసుకుని వస్తువులన్నీ సీజ్ చేసినట్లు తెలిపారు. విద్యార్థిని మృతి సంఘటనపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థిని మృతి చెందే సమయంలో రాసిన సూసైడ్ నోటును విడుదల చేశారు.

## ఏఎంసీ అభివృద్ధికి వ్యాపారులు సహకరించాలి

- ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** నాయుడుపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ధాన్యం వ్యాపారులు తమవంతు సహకారం అందించాలని ఏఎంసీ



చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కోరారు.బుధవారం మార్కెట్ యార్డు కార్యాలయంలో వ్యా పారులతో నిర్వహిం చిన ప్రత్యేక సమావే శంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా రైతులకు అండగా నిలవడమే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. నాయుడుపేట మార్కెట్ యార్డులో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలంటే వ్యాపారుల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన వివరించారు. నిబంధనల ప్రకారం వ్యాపార లావాదేవీలు సాగిస్తూ, మార్కెట్ కమిటీ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.అధికారులు, వ్యాపారులు, పాలకవర్గం సమిష్టిగా కృషి చేసినప్పుడే నాయుడుపేట ఏఎంసీ ఆదర్శంగా నిలుస్తుందని ఉయ్యాల ప్రవీణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.నాయుడుపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) పరిధిలోని ధాన్యం వ్యాపారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండు శాతం మార్కెట్ ఫీజును కచ్చితంగా చెల్లించాలని ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ స్పష్టం చేశారు. ధాన్యం వ్యాపారులు మార్కెట్ ఫీజు చెల్లించేందుకు వీలుగా నాయుడుపేట స్టేట్ బ్యాంక్ వారితో మాట్లాడి క్యూ ఆర్ మిషన్ ను ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఏఎంసి సెక్రటరీ ప్రసాద్ రెడ్డి,అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల

**వెంకటగిరి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా ఓపెన్ జిమ్ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో కొందరు బోర్డులు నాటడం పై స్పందించారు. కళాశాల స్థలాల్లో ఎవరైనా భవనాలు నిర్మిస్తే కూల్చివేస్తామని అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు ఉపయోగపడే కళాశాల స్థలాలను వేలం ద్వారా విక్రయించడం దారుణం అని అన్నారు. స్థలాలు కొన్నవారికి అవసరమైతే కాలేజీ స్థలం ఒక మూల ప్రాంతంలో ఇస్తాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమం అనంతరం పబ్లిక్ హెల్త్ సెంటర్ కి ఎన్టీఆర్ నగర్లో శంకుస్థాపన చేసారు.రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు అని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం అవినీతి తప్ప అభివృద్ధి లేదు అని ఏద్దేవా చేసారు. వెంకటగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ విశ్వనాధం, బీరం రాజేశ్వరరావు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న సినీ యాంకర్ శ్రీముఖి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర స్వామి చెల్లెలైన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని ప్రముఖ సినీ యాంకర్ శ్రీముఖి, జబర్దస్త్ యాక్టర్ ముక్కు అవినాష్‌లు బుధవారం దర్శించుకున్నారు. యాంకర్ శ్రీముఖి, ముక్కు అవినాష్ ఆలయం వద్దకు చేరుకోగానే శ్రీ తాతయ్య గుంట ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ఘన స్వాగతం పలికి అమ్మవారి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి చైర్మన్ మహేష్ యాదవ్ చేతుల మీదుగా అమ్మవారి శాలువ తో సత్కరించి పసుపు, కుంకుమ తీర్థ ప్రసాదాలను చైర్మన్ అందజేశారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**రేణిగుంట, మేజర్ న్యూస్:** గాజులమండ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు రోడ్ భద్రత,హెల్మెట్ ఉపయోగం గురించి, సైబర్ నేరాల గురించి,చదువు యొక్క ప్రాధాన్యత, భారతీయ సంస్కృతి--సంప్రదాయాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. రేణిగుంట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు రేణిగుంట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. సమాజంలో క్రమశిక్షణతో మెలగడం, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, మొబైల్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే అనర్థాలపై స్పష్టంగా అవగాహన కల్పించారు. డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన లింకులు, కాల్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు.

## విద్యార్థులు అన్ని రంగాలపై అవగాహన కలిగిఉండాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** విద్యార్థులు అన్ని రంగాలపై అవగాహన కలిగిఉండాలని పెద్దపంజాణి ఎస్ఐ మారెప్ప విద్యార్థులకు తెలిపారు. మండలంలోని నేలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు అన్ని రంగాలపై అవగాహన కలిగిఉన్నప్పుడే అనుకున్న స్థాయికి చేరుకోగలరని తెలిపారు. అమ్మాయిలు గుడ్ టచ్, బాడ్ టచ్ పైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ మహమ్మారికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని కావున అలాంటి వాటికి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ విధిగా ధరించాలని, గ్రామస్తులకు తెలియజేసే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్సీ దంపతులకు ఆహ్వానం

**– శ్రీ పల్లికొండేశ్వర స్వామికి తొలి సేవ భాగ్యం కలగడం మా అదృష్టం కే.జయచంద్ర నాయుడు**



**బి ఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** నా గలాపురం మండలం లోని సురుటపల్లి లో వెలసిన శ్రీ సర్వమంగళ దేవి సమేత పల్లికొండేశ్వర స్వామి ఆలయం లో నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు, కందేరి విష్ణు కుమారి దంపతులకు మంగళవారం ఆహ్వానం పలికారు.మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో తొలి సేవ అయిన పల్లకి సేవ ఉభయదారు గా మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్రనాయుడు కుటుంబం వ్యవహరించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్సీ దంపతులకు ఆశీర్వచనాలు పలికి, మహా శివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు మాట్లాడుతూ శ్రీ పల్లికొండేశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో తొలి సేవ అయిన పల్లకి సేవ చేసే భాగ్యం తమకు కలగడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

# ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం... ఎమ్మెల్యే పులివర్తి నాని

**– ప్రజల నుండి సమస్యలు తెలుసుకునేందుకు పల్లెబాట కార్యక్రమం**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ప్రతి సమస్యకు పరిష్కారం దిశగా కృషి చేస్తామని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఎమ్మెల్యే పులివర్తి నాని పల్లె బాట కార్యక్రమం రావుల వారి పల్లెలో బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నాని పల్లె బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలలో ప్రజల నుంచి సమస్యలు తెలుసు కునేందుకు పది రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం తొలిరోజు మండలంలోని రావిలవారిపల్లె, కమ్మపల్లి, గణేష్ పురం పంచాయతీలో నిర్వహించారు. గ్రామాలలో పర్యటించి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నా దృష్టికి వచ్చిన సమస్యలు ఒక సంవత్సరం లోపల 90 శాతం పనులను అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇప్పటికే ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉండారన్నారు. పంచాయతీలలో అభివృద్ధి గురించి ఏ సమస్యలో ఉన్న ఆ పంచాయతీకి వచ్చినప్పుడు తమ దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తాసిల్దార్ మధుసూదన్ రావు, ఎంపీడీవో శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ చినబాబు, మండల సింగల్ విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి, మండల తెలుగుదేశం జనరల్ సెక్రెటరీ గిరినాయుడు, నీలకంఠ చౌదరి, మురళి నాయుడు, వసంత కుమార్ నాయుడు, సునీల్ యాదవ్, మండల కూటమి పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## వేగంగా బయోమైనింగ్ పనులు

**– డంపింగ్ యార్డును పరిశీలించిన కమిషనర్ నరసింహా ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** డంపింగ్ యార్డులో బయోమైనింగ్ పనులు వేగం గా చేపట్టాలని కమిషనర్ పి నరసింహా ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కమిషనర్ సంతపేటలోని డంపింగ్ యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ పనులను కమిషనర్, ఎంహెచ్వో డా.లోకేష్ లు పరిశీలించారు. బయో మైనింగ్ లో భాగంగా వ్యర్థాల ప్రాసెసింగ్ జరుగుతున్న తీరును పరిశీలించి, ఇప్పటివరకు ఎంత ప్రాసెసింగ్ చేశారు? ఎంత పెండింగ్లో ఉంది అన్న వివరాలపై సమీక్షించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రాసెసింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఇంతకుముందు కమిషనర్ నగరంలో పారిశుధ్య కార్యక్రమాలు జరుగుతున్న తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంతపేట మస్టర్ పాయింట్ తనిఖీ చేసి కార్మికుల హాజరు పట్టిని పరిశీలించారు. అనంతరం చెత్త తరలించే వాహనాలను పరిశీలించి తడి, పొడి చెత్త వేరుగా సేకరించి రవాణా చేయాలన్నారు. సంతపేట, పీవీకేఎన్ కళాశాల ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. స్వచ్ఛ సర్వేక్షన్ నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సారిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులను ఆదేశించారు.

## విద్యార్థి దశ కీలకం

**–అన్ని రంగాలలో చురుగ్గా రాణించాలి : విసి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మానవ జీవితంలో విద్యార్థి దశ కీలకమని, అన్ని రంగాలలో చురుకుగా పాల్గొని రాణించాలని వీసీ టాటా నర్సింగరావు సూచించారు. ఎస్వీయూ విద్యార్థి సంక్షేమ, సాంస్కృత వ్యవహారాల విభాగం ఆధ్వర్యంలో బుధవారం వర్సిటీ శ్రీనివాస ఆడిటోరియంలో మెరిటోరియస్ అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం విద్య, క్రీడలు, సాంస్కృతిక, సేవా రంగాలల్లో ప్రతిభ చూపిన 150మంది విద్యార్థులకు వీసీ, అధికారుల చేతుల మీదుగా మెరిటోరియస్ అవార్డులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, డీఎస్ డబ్ల్యూసీఏ డైరెక్టర్ మురళీధర్, సీడీసీ డీన్ చంద్రాయుడు, డాక్టర్ పత్తిపాటి వివేక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ బెంగాళ్ళమ్మ పరమేశ్వరీ ఆలయం హుండీ లెక్కింపు



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో ఉన్న శ్రీ 'చెంగాళ్ళమ్మ పరమేశ్వరీ ఆలయం లో ఉన్న పరాకా మణి హుండి లెక్కింపును బుదవారం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ యం ' సుధీర్ బాబు పర్యేక్షణలో ' సహాయ కమీషనర్ ప్రసన్నకుమారీ బి ప్రసన్న కుమారీ సమక్షంలో మహిళాసేవా సమితి సభ్యులు, విరామం భ్యాంక్ ఉద్యోగులు, మెమ్మా సిబ్బంది సహాయ సహకారాలతో లెక్కింపు చేశారు. ఇందులో 108 రోజులు కు గాను 55 లక్షల 86 వేల 616 రూ . నగదు ' వివిధ దేశాలకు సంబందించిన కరెన్సీలు, డాలర్లు, ధీనాలు, రావడం జరిగిందని ఆలయ సిబ్బంది తెలియ జేశారు.

## వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదు

**పాపపు పనులకే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారు**

**– ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఘాటు విమర్శలు**



**నాయుడుపేట,మేజర్ న్యూస్:** కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవం తిరుమల వేంకటేశ్వర స్వామిని కూడా వదలకుండా, లడ్డూ ప్రసాదం లో కల్తీ నెయ్యి సరఫరా చేసిన పాపాత్ములకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారు. అనిప విత్రమైన తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని వాడి కోట్లాది మంది హిందువుల సెంటిమెంట్‌ను దెబ్బతీసిన వైకాపా నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పినా ఇంకా మార్పు రాలేదని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ మండిపడ్డారు. బుధవారం నాయుడుపేట లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వైకాపా తీరుపై నిప్పులు చెరిగారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిని వాడి అపచారం చేశారని అందుకే ఆ దేవుడి ఆగ్రహానికి గురై, రాష్ట్ర ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకు పరిమితం చేశారు" అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంలో ధర్మానికి, రైతులకు పెద్దపీట వేస్తామని.. గత పాలకులలాగా దేవుడి సొమ్మును, ప్రజల ఆస్తులను దోచుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## వైసీపీ అబద్ధాలను త్వరలోనే ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వివరిస్తాం



**కుప్పం, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన శ్రీవారి లడ్డు మహా ప్రసాదం కల్తీ ఘటన పై కుప్పం పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో కుప్పం జనసేన పార్టీ ఇంచార్జీ డాక్టర్ నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాలనలో శ్రీవారి లడ్డు తయారీలో నెయ్యి స్థానంలో రసాయనాలతో కూడిన సింథటిక్ నెయ్యిని వినియోగించి కల్తీ లడ్డూలను తయారు చేయడం ద్వారా కోట్లాది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు కిషోర్, హరీష్, అమీర్, (రెస్కో డైరెక్టర్) , బాలాజీ ,ఏఎంసీ డైరెక్టర్ పవన్ కుమార్, గంగమ్మ గుడి డైరెక్టర్ పవన్ మహేష్, వన్యకులక్షత్రియ స్టేట్ డైరెక్టర్ వామనమూర్తి వీర మహిళలు నవనీత, దివ్య, మౌనిక, సరసమ్మ, కస్తూరి, పార్టీ సీనియర్ నాయకులు సురేష్, చంద్రశేఖర్, మంజునాథ్ శెట్టి, చంద్ర, గణేష్, మునికృష్ణ, గజేంద్ర, మునెప్ప, రాజేంద్ర, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సమీకృత రైతులకు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా వ్యవసాయ పరికరాలు పంపిణీ



బైరెడ్డిపల్లి : మండల పరిధిలోని పాతూరునత్తం క్లస్టర్ నందు పాతపేట గ్రామంనందు బుధవారం మండల వ్యవసాయ అధికారి అద్వర్యంలో రైతుల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలా ఆధ్వర్యంలో అమలవుతున్న వర్షదారప్రాంత అభివృధి పథకం లో భాగంగా సమీకృత సేద్యం అనగా వ్యవసాయం, ఉద్యాన, పశుపోషణ కలిపిచేస్తున్న రైతులను గుర్తించి, వారికి తమ రంగంలో మరింత ఉత్పత్తి, ఆదాయం మెరుగు పరుచుకునేందుకు వారికి వర్మీకొంపోస్ట్ యూనిట్,పాతర గడ్డి, చాశే కట్టర్ వంటి వంటి యూనిట్లను ప్రభుత్వ సబ్సిడీ తో అందించడమైనది ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు కిషోర్ గౌడు మాట్లాడుతూ రైతులు కేవలం వ్యవసాయం పైనే ఆధారపడకుండా ఉద్యాన సాగు, పశుపోషణ ను కూడా కలుపుకొని ఆధునిక, సేంద్రియ పద్ధతులు పాటిస్తూ సుస్థిరమైన ఆదాయం పెంచుకునేలా చూడాలన్నారు, అదేవిధంగా వ్యవసాయ రంగానికి ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పలమనేరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటి చైర్మన్ రాజన్న ,మండల టీడీపీ ప్రెసిడెంట్ కిషోర్ గౌడు కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, ఎ యం సి డైరెక్టర్లు సుబ్రహ్మణ్యం, మంజునాథ్ పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై భయాన్ని వీడి ముందస్తు స్క్రీనింగ్ చేయించుకోవాలి

**తొలిదశలో గుర్తిస్తే క్యాన్సర్‌కు పూర్తి నయం సాధ్యం**

**తిరుపతిలో అత్యాధునిక క్యాన్సర్ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి : కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**






**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** క్యాన్సర్‌పై అనవసరమైన భయాన్ని విడిచి పెట్టి ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని, తొలిదశలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే పూర్తిస్థాయి నయం సాధ్యమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తిరుపతి పట్టణంలో శ్రీకాళహస్తి ఇన్‌స్టిట్యూట్, స్వీకార్ టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన వాకథాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా క్యాన్సర్ కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. అయితే ముందస్తు స్క్రీనింగ్, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటి సర్వేలు నిర్వహిస్తూ క్యాన్సర్‌కు సంబంధించిన లక్షణాలను గుర్తిస్తున్నట్లు తెలిపారు. స్క్రీనింగ్‌లో లక్షణాలు గుర్తించినప్పటికీ కొంతమంది భయంతో ఆసుపత్రులకు రావడం లేదని, క్యాన్సర్ విషయంలో ఎలాంటి భయం అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లాలో శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ రీసెర్చ్, స్వీకార్ టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, స్విమ్స్ వంటి అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్‌ను స్టేజ్-1, స్టేజ్-2దశలో గుర్తిస్తే దాదాపు వందశాతం కోలుకునే అవకాశం ఉందన్నారు. క్యాన్సర్ అనే మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఎన్జీఓలు, రెడ్ క్రాస్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రులు సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ మారథాన్‌ను విజయవంతంగా నిర్వహించిన స్వీకార్‌టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ మెడికల్ డైరెక్టర్ డా.ప్రశాంత్‌కు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులకు, వైద్య సిబ్బందికి, వాలంటీర్లకు పాల్గొన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కారు మబ్బులను గీసిన చిత్రమా..!

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** కారు మబ్బులూ కమ్మిన వేళా... చందమామ తొంగి చూసేవేళా”... చిత్రం భళారే.... విచిత్రం..లా ఉంది ఆకాశంలో దట్టమైన కారు మబ్బులను చూసిన చూపర్లను ఇలానే ఆకట్టుకుంది. ఇది మండల కేంద్రంలోని పెనుమూరులో మంగళవారం సాయంత్రం ఆకాశంలో ఏర్పడిన దృశ్యం.. ఓ చిత్రకాడు గీసిన చిత్రంలా కనిపించే ఈ దృశ్యం నింగిలో ఓ అద్భుతమైన మేఘాల దట్టమైన కారు మబ్బు...అందాలు లొల్లిచే.. సిరులు కురులు... ఓ అందమైన ఆకృతిని తలపిస్తున్న ఈ దృశ్యాలనం చూపర్లు తమ చరవానిల్లో చిత్రాలుగా బంధించారు. దృశ్యాన్ని చూసిన ప్రకృతి ప్రేమికులు ఇలా అంటున్నారు.



# కపిలేశ్వరంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 17వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో బుధవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. గర్భాలయం, ధ్వజస్తంభం, ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలను శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకాధికారి డి.ఫణి కుమార్ నాయుడు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# కూలీల ముసుగులో గంజాయి దందా

**23 కేజీలు గంజాయి స్వాధీనం.. ఐదుగురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కూలీ పనుల ముసుగులో గంజాయి విక్రయిస్తున్న అంతర్రాష్ట్రముఠా ఆగడాలకు నాయుడుపేట పోలీసులు చెక్ పెట్టారు. నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో సీఐ సంగమేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ మెరుపు దాడిలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 23 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు డీఎస్పీ చెంచుబాబు తెలిపిన వివరాలమేరకు బీహార్, ఒడిస్సా, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన ముకేశ్ గిరి, సుధాకర్ దాస్, పింకీ దేవి, శివ దాస్, గోపబంధు దాస్ అనే ఐదుగురు వ్యక్తులు కూలీ పనుల నిమిత్తం శ్రీకాళహస్తి ప్రాంతానికి వలస వచ్చారు. అయితే తమ జల్సాలకు డబ్బు సరిపోకపోవడంతో, ఒడిస్సా నుంచి గంజాయిని అక్రమంగా తరలించి స్థానికంగా విక్రయించడం ప్రారంభించారు. బుధవారం తెల్లవారుజామున మెనకూరు బైపాస్‌రోడ్డు వద్ద గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో డీఎస్పీ చెంచుబాబు రంగంలోకి దిగారు. ఆయన మార్గదర్శకత్వంలో రూరల్ సీఐ సంగమేశ్వరరావు, ఎస్ఐ భాను ప్రసన్న సిబ్బంది కలిసి తహశీల్దార్ సమక్షంలో నిందితులను చుట్టుముట్టారు. పోలీసుల రాకను గమనించిన నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ, సిబ్బంది చాకచక్యంగా వారిని అదుపులోకి తీసుకున్నారు.

**అక్రమార్కులకు డీఎస్పీ హెచ్చరిక...** డీఎస్పీ చెంచుబాబు మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు.కూలీ పనుల పేరుతో వచ్చి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని యువతను వ్యసనాలకు గురిచేస్తున్న ఇలాంటి ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు.



# తల్లిదండ్రులను గౌరవించే ప్రతి వ్యక్తి ధన్యుడే.. తహసీల్దార్

**కోట, మేజర్‌న్యూస్:** తల్లితండ్రులను గౌరవించే ప్రతి వ్యక్తి ధన్యుడని అలాంటి కోవలో ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ చేర్చగలిగిన వ్యక్తి అని, అనునిత్యం వారి తల్లిదండ్రులను స్మరించుకుంటూ... నిరుపేదలకు ప్రజాసేవ అందించడం అభినందనీయమని కోట తహసిల్దార్ జయజయరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిట్టేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎంవి.రావు ఫౌండేషన్ 18వవార్షికోత్సవం, పద్మజ శివ రామయ్యల 25వ వివాహవార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మెగా కంటి వైద్య శిబిరం, రక్తదాన శిబిరం, చెవి, బీపీ,షుగర్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించే శిబిరాన్ని ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఆ శిబిరాన్ని తాసిల్దారు జయ జయ రావు, మండల పరిషత్ కార్యాలయ సూపరిన్టెంట్ పి.శివకుమార్, చిట్టేడు సర్పంచ్ రాఘవయ్య, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జయంతి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసులుతో కలిసి ఎంవి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి విజయలక్ష్మిలు ప్రారంభించారు.



**ఎం.వి.రావు.చిత్రపట ఆవిష్కరణ...** కోట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20 సంవత్సరాల పాటు ఉపాధ్యాయునిగా ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వర్తించిన ముప్పవరపు వెంకటేశ్వరరావు చిత్రపటాన్ని తహసిల్దార్ జయ జయ రావు ఆవిష్కరించి, చిత్రపటానికి పూలమాల, జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఎంవి రావు దంపతుల చిత్రపటానికి జ్యోతి ప్రజలవన చేశారు. ఎంవి.రావు దంపతులకు స్మృతికి చిహ్నంగా రెండునిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల కార్యాలయ ఆవరణలో పాఠశాల సిబ్బంది సమక్షంలో ఎం.వి.రావు. చిత్రపటాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఉచిత వైద్య శిబిరాలను, ప్రారం భించిన తాసిల్దార్. అనంతరం ముందుగా రక్తదాన శిబిరాన్ని, నేత్ర వైద్య శిబిరాన్ని, బీపీ షుగర్ పరీక్షా కేంద్రాలను తాసిల్దార్ జయ జయరావు ప్రారంభించారు. ముందుగా రక్తదాన శిబిరాన్ని తాసిల్దార్ జయ జయ రావు, మండలపరిషత్ కార్యాలయ సూపర్నెంట్ శివకుమార్, చిట్టేడు సర్పంచ్ ప్రారంభించగా చిట్టేడు గ్రామానికి చెందిన యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. గ్రామానికి చెందిన వారు గూడలి గ్రామానికి చెందినవారు తరలివచ్చి గూడూరు పట్టణానికి చెందిన మేడి పల్స్ రక్తనిధి కేంద్రానికి రక్తదానం చేసి సర్టిఫికెట్లు అందుకున్నారు. అనంతరం నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తర్వాత వాసన్ ఐ కేర్, కోట రమేష్ ఐ కేర్ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ బి రమేష్, సిబ్బంది పర్యవేక్షణలో దాదాపు 150 మందికి కంటి పరీక్షలు చేసి దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దాలు అందజేయను న్నామని వారికి కంటి చుక్కల మందులు ఉచితంగా పంపిణీ చేశారు. తదుపరి కంటిలో శుక్లాలు ఉన్న వారిని గుర్తించి వారిని నెల్లూరు వాసన్ ఐ కేర్‌కు తరలించనున్నారు. తదుపరి చెవి పరీక్షలు, బీపీ షుగర్, పరీక్షలకు వృద్ధులు, చిన్నారులు మహిళలు తరలి వచ్చారు. వారికి ఉచితంగా అన్ని పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు సలహాలు వైద్యనిపుణులు కే.గీత అందజేశారు. బుధవారం చిట్టేడు గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాలకు రక్తదాన శిబిరానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిఈటిలు కృష్ణ, ధనుంజయ, విద్యా కమిటీ చైర్మన్ ఉప చైర్మన్ శ్రీనివాసులు, వైస్ చైర్మన్ సురేంద్ర, ప్రధానోపాధ్యాయిని జయంతి, జనార్ధన్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఈ ఉచిత వైద్య శిబిరాలకు సహకరించి సత్ఫలితం అందజేశారు. అనంతరం ఎం.వి.రావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి ఎంవిజయలక్ష్మి, గూడూరుపట్టణానికి చెందిన మెడిపల్స్ రక్తనిధికేంద్రం ఇన్చార్జులు సురేష్, వంశి రెడ్డి, టెక్నీషియన్లు, కోటకి చెందిన రమేష్ ఐ కేర్ డాక్టర్ రమేష్, సిబ్బంది, మల్లం గ్రామానికి చెందిన రీచ సంస్థ ఇంచార్జ్ కే.లత వారి సిబ్బంది జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## మదర్ తెరిసా విద్యార్థుల విజయకేతనం

**పలమనేరు మేజర్ న్యూస్:** 2023-26 విద్యా సంవత్సరమునకు గాను ఎస్ వి యూనివర్సిటీ పరిధిలో మదర్ తెరిసా విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కళాశాలలో ఉన్న వివిధ కోర్సులలో అకాడమిక్ పరంగా ఉన్న ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎస్ వి యూనివర్సిటీ అకాడమిక్ డీన్ రిజిస్టర్, వైస్ ఛాన్సర్ 4-2-26 వ తేదీ జరిగిన యూనివర్సిటీ వేడుకల్లో అవార్డులతో ఘనంగా సత్కరించారు. అవార్డులు అందుకున్న విద్యార్థు లు చందన బీసీఏ, చందన బీకాం, రమ్యశ్రీ బిఎస్సి, హర్షిత బి బి ఏ, ఈ శుభ సందర్భంగా ఈ అద్భుత విజయానికి కారకులైన విద్యార్థులను అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మధుసూదనరావు, కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, వారిని అభినందించారు.

## సోసిలయ్య మృతికి ఘన నివాళి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పచ్చికాపలం గ్రామానికి చెందిన పంచాయతీరాజ్ విశ్రాంతి ఉద్యోగి సోసిల య్యా మృతి చెందాడు. మృత దేహానికి గంగాధర నెల్లూరు నియోజక వర్గ వైఎస్ఆర్సిపి వైద్య విభాగం అధ్యక్షుడు కోలారు ప్రకాష్ పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మండల యువత అధ్యక్షుడు నరేష్ రెడ్డి, నాయకులు నాగరాజు రెడ్డి, భూపాలయ్య, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ దినోత్సవ సందర్బంగా అవగాహన సదస్సులు

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని, బైరెడ్డిపల్లి, తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగినది.ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో తీర్థం పిహెచ్ సి లో మరియు ఉన్నత పాఠశాల, బైరెడ్డిపల్లి లో డాక్టర్ విజయచందర్ అద్వర్యం లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందుర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ "ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి,మనోధర్యమేదానికిమందు,కెన్సర్ భా దితులకు చేయూత నిద్దాం,దూ మాపానం,మద్యపానం,పొగాకు ఉత్పత్తులు వాడకూడదని వీటివలన క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలియజేశారు.. ఈసందర్భంగా డిప్యూటి హెచ్ఇఓ కాంతమ్మ మాట్లాడుతూ,జంక్ ఫుడ్ కల ఆరపదార్థాలు తినకూడదని,అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,వీటివల కూడా క్యాన్సర్ వచ్చేందుకు అవకాశం ఉందని,ఈ క్యాన్సర్ వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. . అదేవిధంగా మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలంటే యోగా,మెడిటేషన్ వంటివి అలవాటు చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి పతి , హెచ్ ఎస్ తిరుమలమ్మ , ఎన్ ఎస్ రెడ్డమ్మ, నవీన, సుజాత,ఆశా విద్యార్దులు పాల్గొన్నారు.



# జాతీయ పథకాల సాధనతోనే ఏపీ ప్రగతి సాధ్యం

- సీఎం చంద్రబాబు మార్గనిర్దేశంలో ఆ దిశగా పనిచేస్తున్నాం
- సమృద్ధి పథకం కింద ఆంధ్రప్రదేశ్కు ఎన్ని యాక్సిలరేటర్లు మంజూరైయ్యాయి
- కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖను వివరాలు కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ
- సానుకూలంగా స్పందించిన భారత ప్రభుత్వం లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, భారత ప్రభుత్వం ప్రవేశపెడుతున్న జాతీయ పథకాలను సాధించుకోవడం ద్వారానే ఆంధ్రప్రదేశ్ ప్రగతి వైపు పయనిస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశంలో ఆ దిశగా తాము పని చేస్తున్నామని ఆయన అన్నారు.పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు బుధవారం ఢిల్లీలో మీడియాకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్కు ప్రపంచ చిత్రపటంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటున్నామన్నారు. భారత ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్కు రావలసిన హక్కులను సాధించడం పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇందులో భాగంగా ఎప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలకు సంబంధించిన వివరాలను తాను కోరి, వాటికి లిఖితపూర్వక సమాధానాలను కూడా రాబడినట్లు చిత్తూరు ఎంపి వివరించారు. తాజాగా...గత ఐదు సంవత్సరాలలో సమృద్ కార్యక్రమం కింద ఎన్ని యాక్సిలరేటర్లు ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించాయి ఎన్ని యాక్సిలరేటర్లు ఎన్నికయ్యాయి, ఈ యాక్సిలరేటర్ల పనితీరును ప్రభుత్వం నిర్వహిస్తుందా,అయితే, ఎన్నికైన యాక్సిలరేటర్లచే కార్యక్రమం కింద మద్దతు ఉన్న స్టార్ట్-అప్‌ల జాబితా,యాక్సిలరేటర్‌లకు ప్రభుత్వం నిధులు అందిస్తుందా, ప్రతి సంవత్సరం యాక్సిలరేటర్‌ల వారీగా కేటాయించి, విడుదల చేసిన మొత్తం నిధులెన్ని అన్న అంశాలకు సంబంధించిన వివరాలను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాదను వివరాల కోరగా, ఆయన తక్షణం స్పందించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా దీనికి సంబంధించిన సమాచారాన్ని లిఖితపూర్వకంగా తమకు అందించినట్లు తెలిపారు.మీట్‌య్ స్టార్టప్ యాక్సిలరేటర్ ఫర్ ప్రొడక్ట్ ఇన్నోవేషన్, డెవలప్‌మెంట్ అండ్ గ్రోత్ కార్యక్రమం, హెల్త్-టెక్, ఎడ్-టెక్, అగ్రి-టెక్, కన్స్యూమర్-టెక్, ఫిన్-టెక్, సాఫ్ట్‌వేర్ అస్ ఎ సర్వీస్, స్థిరత్వం వంటి రంగాలలో సుమారు 300 స్టార్టప్‌లను వేగవంతం చేయాలని ఎన్డీఏ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సమృద్ కార్యక్రమం కింద, 186 యాక్సిలరేటర్లు ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించాయనీ, ఇది 16 రాష్ట్రాలలో 43 అత్యుత్తమ యాక్సిలరేటర్‌ల ఎన్నికకు దారితీసిందని,.. డిజిటల్ ఇండియా కార్పొరేషన్ కింద మేటీ స్టార్ట్-అప్ హబ్ ఎన్నికైన యాక్సిలరేటర్‌ల పనితీరును పరిమాణాత్మక, గుణాత్మక పారామీటర్ల ఆధారంగా పర్యవేక్షిస్తుందని, మరియు అంచనా వేస్తుంది, ఇది మద్దతు ఉన్న స్టార్టప్‌ల ఆదాయం, విలువ పెరుగుదలను కూడా ట్రాక్ చేస్తుందని కేంద్రమంత్రి తనకు అందించిన లిఖితపూర్వక సమాధానంలో వివరించినట్లు చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. సమ్రీద్ ఎన్నికైన యాక్సిలరేటర్‌లకు ప్రతి స్టార్టప్‌కు రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది, అలాగే కార్యక్రమ మార్గదర్శకాల ప్రకారం 40 లక్షలకు మించకుండా స్టార్టప్‌లకు మ్యాచింగ్ ఫండ్‌ను అందిస్తుందన్నారు. ఎన్నికైన 373 స్టార్టప్‌లలో, 241 మ్యాచింగ్ ఫండ్‌ను సాధించాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ తెలియజేసిన అంశాలను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు.

## పూతలపట్టు ఎమ్మెల్యే కి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వినతి

**ఐరాల, (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.సూర్యనారాయణ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ ను మర్యాద పూర్వకంగా కలసి ప్రభుత్వ ఉద్యోగులు ఆర్థిక అంశాల గురించి సున్నంగా వివరించి వినతిపత్రం అందజేయడం జరిగిందని .ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి.శివయ్య పేర్కొన్నారు. ఈమేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఇది మంచి ఆలోచన, చాలా బాగా డిజైన్ చేశారు. మీ రాష్ట్ర అధ్యక్షులు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయండి అని చెప్పారని తెలిపారు. తప్పకుండా నేను రేపు జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఉద్యోగుల బకాయిలు తోపాటు సమస్యల గురించి ప్రస్తావిస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగినదని చెప్పారు. అదేవిదంగా గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకు వెళ్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి.శివయ్య తో పాటు ఉపాధ్యక్షులు దేవినేని నరేష్ బాబు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఎన్ రెడ్డెమ్మ, జిల్లా మహిళా కార్యదర్శి ఎన్ శైలజ, కోశాధికారి , ఉమా, చిత్తూరు తాలూకా అధ్యక్షులు శ్రీ పి మోహన్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, సౌజన్య,జాయింట్ సెక్రటరీ విజయ్ కుమారి,కోశాధికారి దుర్గాప్రసాద్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి శివయ్య తెలియ జేశారు.



## శ్రీ వాలీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

**బిఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** మండలంలోని రామగిరి లో వెలసియున్న శ్రీ వాలీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పోస్టర్ లను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లవుల కాలం నాటి ప్రాచీన దేవాలయం అయిన శ్రీ వాలీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, బీజేపీ నేత పాల పద్మనాభం, టీడీపీ నేతలు రవి రెడ్డి, వాసు రెడ్డి, మురళి, డిల్లీ బాబు, రవి, గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






## రోటరీ ఆద్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన

**గూడూరు, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ ఆద్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. రోటరీ భవనంలో నిర్వహించన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాల్గొన్న నారాయణ మెడికల్ కాలేజీ ఒ హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజిస్ట్ (క్యాన్సర్) డాక్టర్ జి మనోభిరామ్ క్యాన్సర్ వ్యాధి గురించి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ క్యాన్సర్ టెస్ట్ చేయించుకుంటే మొదటి దశలో గుర్తిస్తే మందులతోనే నయం అయ్యే అవకాశం ఉందన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఆపరేషన్స్ చేసే పరిస్థితి వస్తుందని అందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్యాన్సర్ సంబంధిత పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. మహిళలు అయితే వివాహానికి ముందు క్యాన్సర్ వ్యాధి రాకుండా వ్యాక్సిన్ వేయించుకుంటే 99% క్యాన్సర్ వ్యాధి రాకుండా కాపాడుతుంది అని తెలిపారు. అంతర్జాతీయ క్యాన్సర్ డేను పురస్కరించుకుని నారాయణ మెడికల్ కాలేజీ ఒ హాస్పిటల్‌లో ఈనెల 4 నుంచి మార్చి 4 వరకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు మహిళలు మరియు పురుషులకు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరేరు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వి వెంకటేశ్వర్లు రెడ్డి, సెక్రెటరీ మల్లు విజయకుమార్ రెడ్డి, పిడిజి మునిగిరీష్, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ దశరథరామిరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆర్గాన్ డోనర్ జీవాధన్, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ , ఆంకాలజి రీజనల్ ఇంచార్జ్ జాకీర్ రోటరీ మిత్రులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం విజ్ఞానం పెంపుకు దోహదం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పుస్తక పఠనం విజ్ఞానం పెంపుకు దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనంపై ఆసక్తి చూపాలని ఎస్వియూ రిజిస్ట్రర్ ఆచార్య ఎం భూపతి నాయుడు అన్నారు. భారతీయ విద్యా భవన్ తిరుపతి కేంద్రం వారి ఆధ్వర్యంలో నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ తేడా మైదానంలో 18వ పుస్తక ప్రదర్శన బుధవారం విజ్ఞాన వేదికగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తకాలు జ్ఞానార్జనకు ఉపయోగపడగలదని, తల్లిదండ్రులు పిల్లల అభిరుచికి తగ్గట్లు వారిని ప్రోత్సహించాలని తెలియజేశారు. విశిష్ట అతిధిగా తిరుపతి ఐసర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ బలరామన్ హాజరై మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో సైన్స్ పాత్రను, విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి పుస్తకాలు దోహదపడుతాయని తెలియజేశారు. అలాగే సాయంత్రం ఇంజినీరింగ్ ఇన్ యాక్షన్ అనే అంశంపై ఐఐటి అసోసియేట్ ప్రొఫెసర్లు డా.శ్రీరామ్ సుందర్, డా.సుబ్బారెడ్డి ,డాక్టర్ మదన్ మోహన్ విద్యార్థులతో ముచ్చటించారు. పవన శక్తి, ధ్వని శక్తి మరియు ఆవిరి ఇంజిన్‌లకు సంబంధించిన నమూనాలను ఉపయోగించి వివిధ ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థులు అడిగిన అనేక సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం పుస్తక ప్రదర్శన కన్వీనర్ భారతీయ విద్యా భవన్ సంచాలకులు కోశాధికారి డాక్టర్ నడుంపల్లి సత్యనారాయణ రాజు అతిధులను ఘనంగా సత్కరించారు.

## దేశ భవిష్యత్తుకు బలమైన పునాదికేంద్ర బడ్జెట్ -- జీపాల్యం తేజోవతి

**రేణిగుంట మేజర్ న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచ అగ్రరాజ్యంగా నిలబెట్టే ‘వికసిత భారత్’ దిశగా కీలక అడుగుగా నిలుస్తుందని రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జీపాల్యం తేజోవతి పేర్కొన్నారు. రేణిగుంటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ, ఇది కేవలం ఆదాయ--వ్యయాల పట్టిక మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పన, గృహ నిర్మాణం, మహిళా సంక్షేమం కోసం నిధులు కేటాయించడం శుభపరిణామమని తెలిపారు. మహిళా శక్తి, స్వయం సహాయక సంఘాలు, సూక్ష్మ--చిన్న--మధ్య తరహా పరిశ్రమలకు యం.ఎస్.యం.ఇ ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ బడ్జెట్ సకల జనుల సౌభాగ్య బడ్జెట్‌గా నిలుస్తుందని ఆమె కొనియాడారు. మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, పేదలు, మధ్యతరగతి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రహదారులు, రైల్వేలు, పోర్టులు, హౌసింగ్ రంగాల్లో పెట్టుబడులు పెరగడం వల్ల రాష్ట్రాలకు కూడా ఆర్థిక లాభం చేకూరుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, మండల అధ్యక్షుడు ప్రేమ్ రెడ్డి పాల్గొన్నారు.



## వైకాపా నేత సత్యనారాయణ రెడ్డితో మాకు ప్రాణహాని ఉంది

**మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, టిడిపి నేత దార్ల రాజేంద్ర**




**నాయుడుపేట,మేజర్ న్యూస్:** చిల్లకూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సత్యనారాయణ రెడ్డి చేస్తున్న అరాచకాలపై నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ టీడీపీ నాయకులు దార్ల రాజేంద్ర తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై ఉన్న నేర చరిత్రను కప్పిపుచ్చుకోవడానికే సత్యనారాయణ రెడ్డి ప్రజాప్రతినిధులపై, టిడిపి నేతలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. నాయుడుపేటలోని మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ నివాసంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక వివాదాలు సృష్టిస్తూ అందరిని బెదరింపులకు గురిచేస్తే సత్యనారాయణ తీరును ప్రశ్నించినందుకు ఆయన ద్వారా తమకు ప్రాణహాని ఉందని తెలియజేశారు. తమను ఇష్టారాజ్యంగా దుర్భాషలాడుతూ మీడియా ముందు మాట్లాడడం జరిగిందన్నారు. ఈ క్రమంలో సత్యనారాయణరెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన ద్వారా తమకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

**-మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీపై ఆరోపణలు చేస్తే ఖబడ్దార్**

మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ , టిడిపి నాయకులు దార్ల రాజే ఇతర నేతలను బ్రోకర్లని సంబోధించడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “ప్రజల కోసం పనిచేస్తున్న రఫీ పై బురదజల్లడం సత్యనారాయణ రెడ్డి నీచ బుద్ధికి నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక నేరాలతో కోట్ల రూపాయల దగా చేసిన చరిత్ర నీది. ఒక మాజీ ఎంపీని మూడు కోట్లకు ముంచిన మోసగాడివి నువ్వు. నీ అక్రమాలపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ , పవన్ కళ్యాణ్‌లకు ఫిర్యాదు చేశాం” అని హెచ్చరించారు. పోలీసు యంత్రాంగం, జిల్లా యంత్రాంగం సత్యనారాయణ రెడ్డి మాటలను నమ్మవద్దని, బాధితులైన తమకు మరియు టిడిపి కార్యకర్తలకు తక్షణమే రక్షణ కల్పించాలని వారు కోరారు. సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇటువంటి నేరస్తుడిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు.

## ఉద్యోగుల బకాయిలపై బడ్జెట్లో పరిష్కారం చూపాలి

**– ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి. శివయ్య డిమాండ్**

**ఐరాల, (మేజర్ న్యూస్):** చిత్తూరు జిల్లా లలో ని పలువురు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి .శివయ్య తెలుపారు. ఈమేరకు రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల,ఆర్థిక ప్రయోజనాలు సుమారు 35 వేల కోట్లకు చేరుకున్న నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్లో నిర్దిష్టమైన కేటాయింపులు చేపట్టాలని లేనిపక్షంలో ప్రత్యాయంగా పరిష్కారం చూపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి. శివయ్య డిమాండ్ చేస్తూ వినతిపత్రంలో డిమాండ్ చేసినట్లు చెప్పారు. ఓవైపు చట్టబద్ధమైన ఆర్థిక ప్రయోజనాలు తో పాటు వేతన సవరణ, 4 విడతల డి ఏ చెల్లింపు,సరెండర్ లీవులు చెల్లింపులు జరపాలని వినతి పత్రం లో కోరినట్లు వారు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా తరపున జిల్లాలో ఉన్నటువంటి శాసనసభ్యులకు వినిత పత్రాలు అందజేశామని అన్నారు ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు, విశ్రాంతి న్యాయమూర్తితో పిఆర్సి కమిషన్ ఏర్పాటు, మధ్యంతర భృతి, డి ఎ తదితర అంశాలను 2026 -2027 సంవత్సరం బడ్జెట్లో పొందుపరచాలని కోరుతున్నాము ని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు సీఏపీఎస్ జిపిఎస్ విధానాలను సమీక్షించి ఏడాదిలోపు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చి ఉన్నారని గుర్తు చేసినట్లు తెలియ జేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వేలకోట్లు ప్రభుత్వం చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నందున ప్రత్యామయ పరిష్కారంగా మార్గంగా “బాకీ కి భూమి” అనే ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించుతున్నాము వేతన సవరణ కమిషన్ను వెంటనే నియమించాలని వినతి పత్రంలో పొందు పరిచి ప్రభుత్వాన్ని కోరుతున్నాము ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి.శివయ్య తెలిపారు.

## శ్రీవాణి పద్మావతి డిగ్రీ విద్యార్థులు రైజింగ్ స్టార్ అవార్డులకు ఎంపిక

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు: పట్టణం శ్రీవాణి ఒ పద్మావతి డిగ్రీ విద్యార్థులు, యూనివర్సిటీ వారు ప్రకటించిన రైజింగ్ స్టార్



అవార్డులకు ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఈ అవార్డులకు గత సంవత్సరం డిగ్రీ పూర్తిచేసి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. బీఎస్సీ గ్రూప్ కు చెందిన హారతి 92%, ఆఫ్రిన్ 91%, బీసీఏ గ్రూపుకు చెందిన లక్ష్మి 93%, బీకాం సి ఏ కు చెందిన మానస 95%, అనూ శ్రీ 91%, బీఎస్సీ హార్టికల్చర్ కు చెందిన 94% సాధించి యూనివర్సిటీ వారు ప్రకటించిన అవార్డులకు ఎంపికయ్యారన్నారు. నేడు ఎస్వీ యూనివర్సిటీ లో జరిగిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ఐదు మంది విద్యార్థులకు ఎస్వీ యూనివర్సిటీ విసి నర్సింగ్ రావు, ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ విజయ్ భాస్కర రావు, ఎస్ వి యూనివర్సిటీ రెక్టార్ అప్పారావు, రిజిస్టర్ భూపతి నాయుడు, డీన్ చినరాయుడు, చేతుల మీదుగా అవార్డులను అందుకోవడం జరిగింది. అవార్డులు అందుకున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సిపి శ్రీవాణి, అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

## రైతుల పొలాల్లో విద్యుత్ తీగల అపహరణ

**బాధిత రైతు పురుషోత్తం పోలీసులకు ఫిర్యాదు**

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో వ్యవసాయ మోటార్ల కాపర్ వైర్ల దొంగతనాలు వరుసగా జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుపల్లి, కొత్తవేప కుప్పం, నేత్త కుప్పం తదితర పరిసర ప్రాంతాల్లో దొంగలు బరితెగించి వ్యవసాయ బోర్, బావి మోటార్ల నుంచి కాపర్ వైర్లను అపహరిస్తున్నారు. ఒవివరాల్లోకి వెళితే..నేత్త కుప్పం హరిజనవాడ గ్రామానికి చెందిన పురుషోత్తం అనే రైతుకు చెందిన వ్యవసాయ మోటార్ వైర్లను మంగళవారం రాత్రి గుర్తు



తెలియని దుండగులు దొంగిలించారు. నిత్యం కష్టపడి సాగు చేసుకుం టున్న తమపై ఇలాంటి దొంగతనాలు జరగడం వల్ల ఆర్థికంగా భారీ నష్టం వాటిల్లుతోందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. క్షేత్రస్థాయిలో దొంగతనం జరిగిన తీరును పరిశీలిస్తే, దొంగలు పక్కా పథకం ప్రకారం మోటార్లను ధ్వంసం చేసి వైర్లను ఎత్తుకెళ్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ వరుస దొంగతనాలపై విసిగిపోయిన బాధితుడు పురుషోత్తం బుధవారం పోలీసులను ఆశ్ర యించారు. తన పొలంలో జరిగిన దొంగత నంపై ఫిర్యాదు చేసి, నిందితులను వెంటనే పట్టుకోవాలని కోరారు. ప్రధాన కూడలిలో పోలీసులు గస్తీ పెంచాలని ఈ మేరకు బాధి తులు కోరుకున్నాడు. ఇప్పటికే మండలంలో పలు గ్రామాల్లో వ్యవసాయ బావుల వద్ద వైర్లు దొంగతనాలు తరచూ జరుగుతున్నాయని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# వైభవంగా గ్రంథాలయం చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం





**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తిరుపతిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయం సంస్థ అధ్యక్షులుగా. రెడ్డివారి గురువారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం జరిగింది. తిరుపతి ప్రథమ శ్రేణి గ్రంథాలయం ప్రాంగణంలో పెద్దఎత్తున పందిళ్ళు వేసి వేదిక ఏర్పాటు చేసి వేలాది మంది సమక్షంలో ముఖ్యమంత్రి దైవ సమానులైన నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని తన ఒళ్ళో పెట్టుకుని రెడ్డివారి గురువారెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా వేలాది మంది సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాకలక్ష్మి తిరుపతి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ సుగుణమ్మ రాష్ట్ర పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దారు నాయక్ రాష్ట్రయాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పార్లమెంటు అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి సమక్షంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఉమ్మడి జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి ఆర్‌విఆర్ఎస్ఎస్ శర్మ చేతుల మీదుగా రెడ్డివారి గురువారెడ్డి సంస్థగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో పార్లమెంట్ పార్టీ తిరుపతి అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ మాట్లాడుతూ గురువారెడ్డి నిబద్ధతతో పార్టీకి అంకితభావంతో పనిచేసే నాయకుడు ఉమ్మడి జిల్లాలో బీసీల్లో పట్టున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తుతం ఉన్న కూటమి పాలనలో ఒత్తిడి ఉన్న గురువారెడ్డిని చైర్మన్ స్థాయిలో పెట్టాలని ఆలోచనతో ఈ పదవి అప్పగించారు. రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ నేను గత 32 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కోసం మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిరంతరం పనిచేయడం జరిగింది. ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో దానికి విశ్వాసంగా ముఖ్యమంత్రి చిత్రపటాన్ని చేతపట్టుకొని ప్రమాణ స్వీకారకార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో ఉన్నటువంటి గ్రంథాలయాలని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దృఢ సంకల్పంతో ఉన్నారు. దానికి నిదర్శనమే 30వ తారీఖున ఉమ్మడి జిల్లా కుప్పం డిజిటల్ లైబ్రరీని ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగింది ప్రమాణస్వీకారం నకు ముందే నాకు దైవ సమానులు అయినటువంటి పెద్దలు నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నటువంటి అధికారిక కార్యక్రమంలో లైబ్రరీ ప్రారంభంలో పాల్గొనే అవకాశాన్ని కల్పించిన చంద్రబాబునాయుడికి అన్యత రుణపడి ఉంటాను అన్నారు. నిరంతరం గ్రంథాలయాలు అభివృద్ధికి పాటుపడుతూ ప్రభుత్వం తీసుకునే కార్యక్రమాల్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ స్ఫూర్తితో నిరంతరం పనిచేస్తూ అటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తానన్నారు. జిల్లాలో ఉన్నటువంటి శాసనసభ్యులు నియోజకవర్గం శాసనసభ్యులు సుధీర్ రెడ్డితో కూడా కలిసి చర్చించి ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకొచ్చి అదేవిధంగా దాతలు సహకారంతో జిల్లా లైబ్రరీలు రూపురేఖలే మారుస్తామనన్నారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా ఉమ్మడి జిల్లా నలుమూలలు నుండి కుప్పం, శ్రీకాళహస్తి, తిరుపతి మిగతా అన్ని నియోజక వర్గాలు నుండి భారీ ఎత్తున వేలాదిమంది ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరవ్వడం తెలుగుదేశం పార్టీ కి ప్రజల్లో మంచి పట్టు ఉంది అనేదానికి నిదర్శనమని గురువారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, శ్రీకాళహస్తి శాసన సభ్యులు వెంకట సుధీర్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ పార్టీ అధ్యక్షులు దారుణ నాయక్, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎక్స్ ఎమ్మెల్యే సుగుణమ్మ, యాదవకార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ యాదవ్, చిత్తూరు పార్టీ అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు బాబు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాష్ట్ర మాజీ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పోలిశెట్టి, కడప డిసిఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, శ్రీకాళహస్తి బిజెపి ఇన్చార్జ్ కోలా ఆనంద్, తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, కోడూరు బాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్యవర్గ నాయకులు మబ్బు దేవనారాయణరెడ్డి, బొమ్మి సురేంద్ర సురా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, దంపూర్ భాస్కర్ యాదవ్ , మునం శ్రీనివాసులు, చలపతి నాయుడు, గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మహేష్, తిరుపతి పార్టీ నాయకులు జేబీ శ్రీనివాస్, పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శివ కోటిరెడ్డి, పార్టీ నాయకులు కోదండ యాదవ్, దేవానంద నాయుడు, శ్రీకాళహస్తి పార్టీ పరిశీలకులు అంకమ్మ చౌదరి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు యశ్వంత్ రెడ్డి, లోకేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు మునిరాజా, చెంచయ్యనాయుడు, ఉద్యోగ సంఘాలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలంలోని 6 మందికి ఐదు లక్షల 36వేల 148 రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులను గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అందజేశారు. మండలంలోని పాతగుంట గ్రామానికి చెందిన రాజేశ్వరమ్మకు ఒక లక్ష 29 వేల 231 రూపాయలు, పాత గుంటకు చెందిన శీను కు ఒక లక్ష 25 వేల 373 రూపాయలు, టీకేపురం గ్రామానికి చెందిన రవిబాబుకు 30 వేల 785 రూపాయలు, మోహన్ సాయికి 68 వేల 916 రూపాయలు, దేవర గుడిపల్లి గ్రామానికి చెందిన వనజకు ఒక లక్ష యాభై వేల రూపాయలు, వావిలి చేను గ్రామానికి చెందిన పాండు రెడ్డికి 31 వేల ఎనిమిది వందల నలభై మూడు రూపాయలు చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం టిడిపి పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, పార్లమెంటు కార్య నిర్వహణ కార్యదర్శి చంగ్రాయిరెడ్డి,, సింగిల్ విండో డైరెక్టర్ రవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.




## రచ్చబండ కార్యక్రమానికి ఏర్పాట్లు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో ఈనెల 6వ తేదీ ఉదయం 11 గంటలకు రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బివిఎం శివశంకర్, మాజీ జిల్లా డిసిసి అధ్యక్షులు భాస్కర్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జి రామ్ జి పేరుతో కొత్త చట్టం తీసుకురావడం అన్యాయమని తెలిపారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం నల్లగుట్లపల్లిలో రచ్చబండ కార్యక్రమానికి రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి హాజరై ఉపాధి కూలీలతో మాట్లాడనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా గురవా రెడ్డి నియామకం

చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్. ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా రెడ్డి వారి గురవారెడ్డి నియామకమయ్యారు. బుధవారం తిరుపతి ప్రథమ గ్రంథాలయ సంస్థ వద్ద జరిగిన కార్యక్రమంలో రెడ్డివారి గురువారెడ్డిని దుశ్శాలవ పూలమాలతో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్,, చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు నియోజకవర్గ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పి రాధాకృష్ణన్, యువ నాయకుడు దామోదరం ఘనంగా సత్కరించారు. గురవా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు తనపై నమ్మకంతో కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తానని తెలిపారు.



# నా దైవ సమానులకి ఎల్లప్పుడ రుణపడి ఉంటా

### టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య

**పెళ్లకూరు మేజర్ న్యూస్:** నా దైవ సమానులైన సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యంకు, సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయశ్రీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు.మండలంలోని కొత్తూరు గ్రామానికి సంచి కృష్ణయ్య యాదవ్ తన రాజకీయ జీవితం తెలుగుదేశం పార్టీ నుండి ప్రారంభించారు.అప్పటి నుండి నేటి వరకు ఇతర పార్టీ తీర్థం పుచ్చుకోకుండ టీడీపీ లో తనదైన శైలిలో నడుచుకుంటూ మండలంలో ఒక గొప్ప నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాధించారు.గతంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ పార్టీ తరపున సర్పంచ్‌గా పోటీ చేసి భారీ మెజారిటీతో పంచాయతీలో టీడీపీ జెండాను ఎగర వేశారు.మండలంలో అట్టడుగున ఉన్న టీడీపీ పార్టీ ని బలోపేతం చేయడం కోసం గతంలో మండల అధ్యక్షులుగా అతనికి పదవిని కట్టబెట్టారు.అధ్యక్షులు పదవి దక్కించుకున్న సంచి కృష్ణయ్య 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులను కలుపుకుంటూ కూటమి అభ్యర్థి గెలుపు కు అహర్నిశలు కష్టపడి ప్రత్యేక కృషి చేశారు. దీంతో నియోజవర్గ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న మండల అధ్యక్షులు సంచి కృష్ణ యాదవ్ కు మరోసారి అధిష్టానం మండల అధ్యక్షు పదవిని కట్టుపెట్టింది. దీంతో విజయవాడలో శిక్షణ కార్యక్రమం పూర్తిచేసుకుని సూళ్లూరుపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీకు టిడిపి ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యంకు శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముకి ఆనికట్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, నాయకులు నేలవల్లి సిద్దల నాయుడు, మదన్మోహన్ నాయుడు, పాలచూరు నరేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

# ఎంబియూ యూనివర్సిటీ కిడ్నాప్ కేసులో 13 మందిని అరెస్ట్

**ఇంకా మరి కొంతమందిని అరెస్టు కావలసి ఉంది**

**మూడు ఇన్నోవా కార్లను ఓ ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**వివరాలను వెల్లడించిన అడిషనల్ లా అండ్ ఆర్డర్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి**

**తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రంగంపేటకు సమీపంలో సినీ నటుడు మోహన్ బాబు నిర్వహిస్తున్న (ఎంబీయూ) యూనివర్సిటీలో అక్రమాలు జరుగుతున్నాయని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపనలు చేసి మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు వస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు ఈ మార్గంలో వెళుతుండగానే పెద్ద సంఖ్యలో 30 మందికి పైగా మోహన్ బాబు యూనివర్సిటీ సిబ్బంది, మద్దతుదారులు ఎస్ఎఫ్ఐ కార్యకర్తలపై దాడులకు పాల్ప డ్డారు. ఆ తర్వాత ఎస్ఎఫ్ఐ నాయకులు బలవంతంగా వాహనాలలో వేసుకొని కిడ్నాప్ చేసినట్లు సమాచారం వారిలో కొందరిని కిడ్నాప్ చేసిన ఎస్ఎఫ్ఐ నేతలను నారావారిపల్లె సమీపంలోని ఫాం హౌస్ లో బంధించారు ఈ ఘటనపై బుధవారం కిడ్నాప్ పాల్పడిన వారిలో విద్యానికేతన్ పిఆర్ఓ సతీష్ తో పాటు మరో 12 మంది పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో బౌన్సర్లు, సిబ్బంది ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బౌన్సర్లను స్వీయరక్షణ కోసమే ఉపయోగించాలి గాని విద్యానికేతన్ నిర్వాహకులు బౌన్సర్లతో నేరాలు చేయిం చారు. వీరితో పాటు మూడు ఇన్నోవా కార్లను ఓ ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నామని విద్యానికేతన్ పిఆర్ఓ సతీష్ ఇచ్చిన ఫిర్యాదుతో విద్యార్థి సంఘాల నేతలపై కూడా కేసులు నమోదయ్యాయి వాటిని కూడా విచారిస్తా మని విద్యార్థి సంఘాల నేతలు డబ్బులు డిమాండ్ చేశారా లేదా అన్నది తేల్చాల్సి ఉందని అడిషనల్ లా అండ్ ఆర్డర్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి తెలిపారు.



# వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా కేంద్రం బడ్జెట్

## - మాజీ శాసనమండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత భారత్ స్వర్ణాంధ్ర 2047 దిశగా ఉందని మాజీ శాసనమండలి సభ్యులు మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అరుదైన ఖనిజాల అభివృద్ధికి బడ్జెట్లో నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదే పదే ఢిల్లీ పర్యటనలు చేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన కృషి 'కేంద్ర బడ్జెట్ 2026-27'లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ బడ్జెట్ 'వికసిత్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా, ముఖ్యమంత్రి ఆకాంక్షించిన 'స్వర్ణాంధ్ర--2047' దిశగా అడుగులు వేస్తోందన్నారు. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏడీబీ నిధుల ద్వారా రూ. 1,088.91 కోట్లు, సమీకృత పట్టణాభివృద్ధికి రూ. 452.09 కోట్లు కేటాయించడం చంద్రబాబు సాధించిన భారీ విజయమని అభివర్ణించారు.రాష్ట్ర పర్యాటక రంగానికి కేంద్రం కొత్త ఊపిరి పోసిందన్నారు. అరకులో ట్రెక్కింగ్, హైకింగ్ మార్గాలను రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడమే కాకుండా, పులికాట్ సరస్సులో పక్షుల్ని వీక్షించేందుకు 'బర్డ్ వాచింగ్ ట్రైల్స్'కు ప్రాధాన్యత నిచ్చిందన్నారు. మౌలిక వసతుల పరంగా పట్టణాల్లో తాగునీరు, డ్రైనేజీ కోసం రూ. 800 కోట్లు, గ్రామీణ రోడ్లకు రూ. 500.99 కోట్లు, రహదారులు-వంతెనల పునర్నిర్మాణానికి ఎన్డీబీ ద్వారా రూ. 100 కోట్లు సాధించి చంద్రబాబు తన మార్క్ చూపించారన్నారు.

విశాఖపట్నం పోర్టు ట్రస్ట్కు రూ. 450 కోట్లు, విశాఖ పెట్రో యూనివర్సిటీకి గతంలో కంటే అధికంగా రూ. 302 కోట్లు కేటాయించడం విశేషమన్నారు. పారిశ్రామికంగా గూగుల్-రిలయన్స్ డేటా సెంటర్లకు పన్ను రాయితీలు, అరుదైన ఖనిజాల అభివృద్ధికి రూ. 1,000 కోట్లు, వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు రూ. 100 కోట్లు కేటాయింపులు జరిగాయన్నారు. క్లస్టర్ స్థాయిలో మండలానికి రూ. 20 లక్షల చొప్పున 670 మండలాల్లో డీమార్ట్ తరహా కేంద్రాలు, కొబ్బరి, కోకో, జీడి మామిడి సాగుకు కేంద్ర సాయం లభించనుంది. విభజన కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి పదే పదే ప్రాజెక్టులు రాబట్టడం ద్వారా చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధిని చాటారని అన్నారు. మొత్తం మీద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లాభపడిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు, కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## శివయ్య అన్నదానానికి విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిత్య అన్నదానానికి బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప సమక్షంలో శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అన్న ప్రసాదానికి హైదరాబాద్ వాస్తవ్యులు జ్యోతిర్మయి, మనోజ్ ఈవో టి బాపిరెడ్డికి అందజేయడం జరిగింది. బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులుడాక్టర్ చంద్రప్ప మిత్రులు మనోజ్, జ్యోతిర్మయి లు తమ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన సందర్భంగా చంద్రప్ప స్వాగతం పలికారు అనంతరం ఆలయ పిఆర్ఓ రవి వారికి స్వామి అమ్మవార్ల దర్శనం చేయించి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వారు ఆలయ అన్నప్రసాద వితరణకు లక్ష రూపాయలు విరాళం డొనేషన్ కౌంటర్లో అందజేసి, ఆలయ ఈవో బాపిరెడ్డి చేతులు మీదుగా లక్ష రూపాయల రసీదును వారికి అందించారు, ఈ కార్యక్రమంలో చంద్రప్ప కుమారుడు తరుణ్, ఆలయ పిఆర్ఓ రవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యవేడు ఏపీఎస్ఆర్టీసీలో

# నూతన కార్యవర్గం

### ఎట్టకేలకు స్థానికుడుకు పట్టం కట్టిన ఆర్టీసీ యూనియన్

**బి ఎన్ కండ్రిగ మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు ఏపీ ఎస్ఆర్టీసి సంబంధించి నిన్న (3-2-2026)రోజు సత్యవేడు డిపో నందు సర్వసభ్య సమావేశం పి.మనోహర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో నూతన కమిటీని ఏనుకోవడం జరిగింది. సత్యవేడు మండల స్థానికుడు సౌమ్యుడు, స్నేహశీలి, నిగర్వి, సమయస్ఫూర్తి, ద్వంద ఓడంబుడిక నైపుణ్యత కలిగిన వ్యక్తి మరియు అధికారుల కార్మికుల మధ్య సమాలోచన అనుసరించదగ్గ వ్యక్తి అందరి మన్ననలు పొందినటువంటి నాగరాజు ను మరియు (డ్రైవర్) డిపో అధ్యక్షుడిగా, ఎస్ యం.బాబు డ్రైవర్ డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ గా, కె.వెంకటయ్య కండక్టర్, కె.గ్యారేజ్ సెక్రటరీగా, ఎన్ కె.రాజా మెకానిక్ వీరిని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అధికారుల కార్మికుల మధ్య సమకాలికుడిగా వ్యవహరిస్తానని మరియు డిపో యొక్క అభివృద్ధి కార్యక్రమాలకు మరియు ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందు కు ముందుంటానని తెలిపాడు.ఈ కార్యక్రమానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.ఎన్.వర్మ, జిల్లా అధ్యక్షులు జి ఆర్ చంద్ర, జిల్లా కార్యదర్శి వి మస్తాన్, జిల్లా ప్రచార కార్యదర్శి జె సతీష్ నాయుడు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప మరియు జిల్లా నాయకులు డిపో ఉద్యోగస్తుల అత్యధికంగా సుమారు వంద మంది కి పైగా పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యాంజలి 2.0 పై పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను సంసిద్ధం చేయండి

### - మండల విద్యాశాఖ అధికారులు



**పెనుమూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాంజలి పోర్టల్ లో పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రణాళికలను సంసిద్ధం చేయాలని మండల విద్యాశాఖ అధికారులు రాజేంద్రన్, భాస్కర్ నాయుడు అన్నారు. బుధవారం పెనుమూరు మండల వనరుల కేంద్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఎస్ఎంసి సభ్యులకు విద్యాంజలి 2.0 పై శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల వనరులలో మౌలిక సదుపాయాలు పెరగడం వల్ల పాఠశాలల మొత్తం ప్రమాణాలకు సహాయపడటం వలన ఉపాధి కల్పన పెరుగుతుంది. అలాగే విరాళంగా ఇచ్చిన వస్తువులు , మౌలిక సదుపాయాల సామాగ్రి మంచి స్థితిలో ఉండాలి. స్వచ్ఛంద సేవకుడు కఠినమైన గోప్యతను కాపాడుకోవాలి. స్వచ్ఛంద సేవకులు సంబంధిత వస్తువులు మంచి స్థితిలో ఉన్నాయని చట్టబద్ధంగా స్వచ్ఛంద సేవకుడి స్వంతం అని పరికరాలు, సామగ్రి లేదా ఆస్తులకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని స్వయంగా ధృవీకరించుకోవాలి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీదేవి కుమారస్వామి రెడ్డి ,రమేష్ బాబు కె బుజ్జి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు పాల్గొన్నారు.

## పాడి రైతులను లక్షాధికారులు చేయడమే ధ్యేయం

**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** పాల బిల్లుల రూపంలో పాడి రైతులను, మహిళలను లక్షాధికారులను చేయడమే ధ్యేయమని శ్రీజ సంస్థ సీఈఓ తిమ్మప్ప తెలిపారు. యర్రావారి పాలెం మండలంలోని ఉదయామణిక్యం లో శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లక్షపతి దీదీ ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాల బిల్లుల రూపంలో సంవత్సరానికి లక్ష రూపాయల పైగా ఆదాయం పొందుతున్న శ్రీజ సభ్యులను ఆహ్వానించి లక్షపతి దీదీ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగిందన్నారు. శ్రీజ సంస్థ ద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న మొబైల్ అంబులెన్స్ సర్వీస్, ఇండియన్ బ్యాంక్ ద్వారా సభ్యులకు కల్పిస్తున్న లోన్లు, అలాగే భవిష్యత్ ప్రణాళికలైన చిత్రావతి ఫోడర్ ఆర్గనైజేషన్, గడ్డి విత్తనాల పంపిణీ, తోతపూరి మామిడి కొనుగోళ్లు, బేబీ కార్న్ కొనుగోలు పై అవగాహన కల్పించారు. అనంతరం హెడ్ ప్రొక్యూర్‌మెంట్ రాజేంద్ర బాబు, పీఐబీ హెడ్ నిశాంత్ సభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ మేనేజర్లు, భాకరపేట ఏరియా మేనేజర్ భాస్కర్ రెడ్డి, పీఐబీ అధికారి కేశవ, సూపర్‌వైజర్లు చిరంజీవి, నాగేశ్వర్, వినోద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



**బిఎన్‌కండ్రిగ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఆంభాకం టు మదనంజేరి మార్గంలో ఓమామిడితోటలో పేకాట స్థావరంపై స్థానిక పోలీసులు దాడులు జరిపారు. ముందస్తు సమాచారం మేరకు స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి ఆధ్వర్యంలో పోలీసు బృందం మంగళవారం రాత్రి 6.30 గంటల సమయంలో ఆంభాకం గ్రామానికి చేరుకున్నారు.గ్రామానికి సమీపంలో గుట్టు చప్పుడు కాకుండా బెట్టింగ్ పెట్టి ఆడుతున్న పేకాట స్థావరంపై దాడులు జరిపి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు తప్పించుకొని పరారయ్యారు.ఈ నేపథ్యంలో పేకాట స్థావరంలో బెట్టింగ్ సొమ్ము 3250 రూపాయలను,ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఈ సందర్భంగా ఎస్ఐ సాయినాథ్ చౌదరి పేర్కొన్నారు. పేకాట,గంజాయి విక్రయాలు,అసాంఘిక కార్యకలాపాలు వంటి వాటిపై సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ విషయంలో ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

## మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థి ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలి: సిఐటియు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మోహన్ బాబు యూనివర్సిటీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి బాలాజీ ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా యూనివర్సిటీలో యాజమాన్యం విద్యార్థులు, తల్లిదండ్రుల పట్ల వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో ఓ విద్యార్థి మరణం పలు అనుమానాలను కలిగిస్తోందని, పోలీసులు నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపి నిజా నిజాలు వెల్లడి చేయాలని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులకు కడుపు శోకాన్ని మిగల్చకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని కందారపు మురళి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## మంగపతినాయుడు నగర్‌లో పట్టపగలే చోరీ

**తాళం వేసి ఇంట్లోకి ప్రవేశించిన గుర్తుతెలియని దుండగులు**

**బీరువాలో దాచిన సుమారు 8 సవర్ల బంగారు ఆభరణాలు అపహరణ**

**సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టపగలే తాళంవేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన నాయుడుపేట పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణంలోని మంగపతినాయుడు నగర్‌లో మైఖేల్ నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి ఓజిలికి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గుర్తించిన గుర్తుతెలియని దుండగులు తాళం పగులగొట్టి బీరువాలో దాచిన సుమారు 8 సవర్ల బంగారు ఆభరణాలను అపహరించుకు వెళ్లారు. మైఖేల్ ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఇంట్లో వస్తువులు చెల్లా చెదురుగా పడవేసి ఉండడంతో పరిశీలించగా చోరీ జరిగినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిత్తూరు జిల్లా కాపు పొలిటికల్ జెఎసి అధ్యక్షుడుగా గోపీనాథ్



కుప్పం,మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా కాపు పొలిటికల్ జెఎసి అధ్యక్షుడుగా మాజీ సర్పంచ్,టీడీపి రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ శ్రీ కృష్ణ దేవరాయల బలిజ సేవా సంఘం అధ్యక్షులుగా గోపీనాథ్‌ను నియమిస్తూ రాష్ట్ర జెఎసి అధ్యక్షులు వేల్పూరు శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు, తెలగ, బలిజ, ఒంటరి, తూర్పు కాపు, మున్నూరు కాపుల రాజకీయ ఏకీకరణ పురోగతి, ఆర్థిక ప్రగతి, సంక్షేమం లక్ష్యాలుగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## తిరుపతి రైల్వే స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి రైల్వే స్టేషన్‌ను బుధవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేసారు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు, ఐపిఎస్., రాత్రి వేళ తిరుపతి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్‌లోని భద్రతా ఏర్పాట్లు, ప్రయాణికుల రద్దీ, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి, రాత్రి వేళల్లో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు వస్తువులపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. రైల్వేస్టేషన్ వంటి అత్యంత రద్దీ ప్రాంతాలలో ఎటువం టి అలసత్వానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని, పిక్‌పాకెటింగ్, చైన్ స్నాచింగ్ తదితర అసాంఘికకార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. అదేవిధంగా, స్టేషన్ పరిసరాలలో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలన్నారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితులు గమనించినవెంటనే తక్షణమే స్పందించి, అవసరమైతే ఉన్నతాధి కారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా లో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విజిబుల్ పోలీసింగ్ కొనసాగించాలన్నారు.

## ఉత్తమ అధికారిణి శారదకు ఘన సన్మానం

**మండల సర్వసభ్య సమావేశంలో అభినందనల జల్లు**

**ఉద్యానవన శాఖ అధికారిణిని సన్మానించిన ఎంపీపీ, ఎంపీడీవో.**

**విధుల పట్ల అంకితభావానికి దక్కిన గుర్తింపు : ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి**

**కయ్యూల శారదకు ప్రజాప్రతినిధుల సత్కారం**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం అధికారుల అభినందనల మధ్య ఉత్సాహంగా సాగింది. ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఉత్తమ అధికారిణిగా అవార్డు అందుకున్న ఉద్యానవన శాఖ అధికారిణి కయ్యూల శారదను ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి, ఎంపీడీవో నారాయణరెడ్డి ప్రజాప్రతి నిధులు ఘనంగా సత్కరించారు.మండల పరిషత్ అధ్యక్షురాలు గడ్డం అరుణా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు, ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజాప్రతి నిధులు, అధికారులు, ఉద్యానవన శాఖ అధికారిణి కయ్యూల శారదనుశాలు వాతో కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో ఆమె చూపిస్తున్న అంకితభావం, రైతులకు ప్రభుత్వ పథకాలను చేరవేయడంలో ఆమె చేస్తున్న కృషి నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి , ఎంపీడీవో నారాయణ రెడ్డి మాట్లాడుతూ "నాయుడుపేట నియోజకవర్గంలోని 8 మండలంలో పనిచేస్తున్న ఒక అధికారిణి నియోజకవర్గ స్థాయిఉత్తమ అవార్డును అందుకో వడం మనందరికీ గర్వ కారణంగా ఉందని రైతుల పట్ల ఆమె చూపిస్తున్న చొరవ ఇతర అధికారులకు ఆదర్శప్రాయం" అని కొనియాడారు. ఎంపీడీవో నారాయణరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఉద్యానవన పంటల అభివృద్ధికి శారద చేస్తున్న సేవలను ప్రశంసించారు. సన్మానం అనంతరం అధికారిణి శారద మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి సత్కరించినందుకు మండల పరిషత్ సభ్యులకు, తోటి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, మండల రైతులకు మరింత సేవలందిస్తానని ఆమె పేర్కొన్నారు.

## ఎంబీయూ గుర్తింపును రద్దు చేయాలి

**విద్యార్థి నేతల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలి**

**అక్రమంగా వసూలు చేసిన ఫీజును విద్యార్థులకు తిరిగి చెల్లించాలి**

**ఆరవ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యాసంస్థల బంద్**

**మోహన్ బాబు విష్ణును వెంటనే అరెస్టు చేయాలి**

**రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాల తీర్మానం**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రంగంపేటలోని మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపులు వెంటనే రద్దుచేసి, విద్యార్థి సంఘ నేతలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని మోహన్ బాబు, కుమారుడు మంచు విష్ణులను తక్షణం అరెస్టు చేయాలని పలువురు విద్యార్థి ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల ప్రతినిధులు డిమాండ్ చేశారు. మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నించేందుకు గల మెత్తిన విద్యార్థి సంఘం నాయకులను కిడ్నాప్ చేయడంతో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎల్ఎస్ఏ, ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘాలతో పాటు వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు ఆధ్వర్యంలో బుధవారం యశోద నగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పలు తీర్మానాలను చేసి మీడియాకు విడుదల చేశారు. ఎంబీయూ గుర్తింపులో రద్దు చేయాలని, విద్యార్థుల నుంచి వసూలు చేసిన 26 కోట్ల సొమ్మును తిరిగి చెల్లించాలని, ప్రధాన నిందితులను బహుశాలను దోషులను జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన దాడి కిడ్నాప్ తదితర చర్యలను నిరసిస్తూ అన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం బాలాజీ కాలనీలోనే జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మోహన్ బాబు మంచు విష్ణు దిష్టిబొమ్మలను దగ్ధం చేయటం జరుగుతుందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. శుక్రవారం ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలలో విద్యాసంస్థల బంద్ జరుగుతుందని, తిరుపతిలోని అన్ని ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థలు బందుకు సంఘీభావం ప్రకటించి మూసివేయాలని నేతలు యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సిపిఐ ఎంఎల్ తిరుపతి నగర కార్యదర్శి వెంకటరత్నం, ఆర్‌పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి. అంజయ్య మాట్లాడుతూ మోహన్ బాబు విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థుల వద్ద అక్రమంగా 26 కోట్ల రూపాయలు ఫీజులు పేరుతో వసూలు చేయడాన్ని ప్రశ్నిస్తే కిడ్నాప్ చేస్తారా? అని ప్రశ్నించారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన విద్యాసంస్థలో రౌడీలు, గుండాలు, బౌన్సర్లను పెట్టుకొని ప్రశ్నించిన వారిపై బెదిరించడం, భౌతిక దాడులకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్‌ను, యూని వర్సిటీ విద్యార్థినేత వినోద్‌ను మోహన్‌బాబు యూనివర్సిటీకి సంబంధించిన వారు వాహనాల్లో వచ్చి కిడ్నాప్ చేసి నేతలను తీవ్రంగా కొట్టారని, మోహన్‌బాబునే ప్రశ్నించేంత గొప్ప వాళ్లా మా మాట వినకపోతే చంపేస్తామని బెదిరించారని తెలిపారు. కిడ్నాప్ జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ దృష్టికి, అడిషనల్ ఎస్పీ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ల డంతో కిడ్నాప్ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని కిడ్నాపర్లను పట్టుకొని బాధితులను పోలీసులు రక్షించారన్నారు. ఫిర్యాదు చేసిన గంటలలోనే కిడ్నాపర్ల ను పట్టుకొని విద్యార్థి నేతలను కాపాడినందుకు కలెక్టర్, ఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు రౌండ్ టేబుల్ సమావేశంలో అభినందనలు తెలియజేశారు. కిడ్నాప్‌కు పాల్పడిన యూనివర్సిటీ పీఆర్వో సతీష్‌ను, బౌన్సర్లను ఈ సంఘటనకు కారకులైన మోహన్ బాబును, కుమారుడు విష్ణులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వివాదాలకు కారణమవుతున్న మోహన్‌బాబు యూనివర్సి టీ అనుమతులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మోహన్ బాబు విద్యా సంస్థల వద్ద ప్రైవేట్ వ్యక్తులు హాస్టల్ నిర్మాణం చేసుకోవాలంటే ముందుగా మోహన్ బాబు పర్మిషన్ తీసుకోవాలని, ప్రతి నెలా హాస్టల్ యజమానులు ఒక్కొక్కరు యాభైవేల రూపాయలు మోహన్ బాబుకు చెల్లించాలని తెలిపారు. కిడ్నాప్‌కు గురైన అక్బర్, వినోద్ మాట్లాడుతూ సిపిఎం, సిపిఐ పార్టీల నేతలు తక్షణం స్పందించి పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎస్పీ, ఏఎస్పీలు తక్షణం స్పందించిన ఫలితంగా ప్రాణాలతో బయటపడ్డారని తెలిపారు. మోహన్‌బాబు యూనివర్సిటీలో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలపై విద్యార్థి సంఘాలుగా పోరాడుతూనే ఉంటామని తెలిపారు. తమకు అండగా నిలిచిన విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలకు, ప్రజా సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నగేష్, బీసీ సంక్షేమ సంఘం అఖిలభారత నాయకులు ఆల్ మెన్‌రాజు, తిరుపతి స్థానిక హక్కుల పోరాట కమిటీ నాయకులు డిఎంపి భాస్కర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు పవిత్ర, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున్, ఎన్ ఎల్ ఎస్ ఏ అధ్యక్షులు సుందర్రాజు, జై భారత్ నేషనల్ పార్టీ స్టూడెంట్ విభాగం అధ్యక్షులు భార్గవ్ సాయి, తిరుపతి యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న విద్యార్థిసంఘాల నేతలను కిడ్నాప్ చేసి నంత మాత్రాన, మోహన్‌బాబు యూనివర్సిటీ యాజమాన్యం చేసిన తప్పుల నుండి తప్పించుకోలేరన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా, నన్ను ఎవరూ ఏమి చేసుకోలేరు అనే గర్వంతో మోహన్‌బాబు చెప్పడాన్ని ఆయన అహంకారాన్ని తెలియజేస్తుందన్నారు. వీరి మోసాలను రాష్ట్ర వ్యాప్తంగా తెలియజేస్తామని, వీరి ఆటలు కొనసాగనీయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కె. వేణుగోపాల్, సిపిఐ నగర కార్యదర్శి జె.విశ్వనాథ్, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు జయచంద్ర, జిల్లా కార్యదర్శి పి. సాయి లక్ష్మి, సిఐటియు జిల్లా నేతలు జి.బాలసుబ్రమణ్యం, పి.మునిరాజా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎన్ నరేంద్ర, మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు రామకృష్ణ, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పి.బుజ్జి, ఎన్.మాధవ్, రైతు సంఘం జిల్లాకార్యదర్శి పి. హేమలత,ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రణీత్,ఎస్.ఎఫ్. ఐ నేతలు రవి,మహేష్ బాబు,నరసన్న పాల్గొన్నారు.